VISALAANDHRA Phone No. 5301 ఉ ద య ం ★ ★ Regd No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 20 సంచిక 127 || విజయవాడ 13-8-1970 గురువారం || 6 పేజీలు 12 పై.

703298

విశాలాంధ్ర
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44-00	....	రు. 58-00
6 నెలలకు	22-00	....	29-00
3 నెలలకు	11-25	....	14-50
నెలకు	3-75	....	5-00

బాన్, మాస్కోల సంతకాలు

బలప్రయోగ విసర్జన ఒప్పందంపై

మాస్కో, ఆగస్టు 12

సోవియట్, పశ్చిమ జర్మనీలు నేడు యిక్కడ బలప్రయోగ విసర్జన ఒప్పందంపై సంతకాలు చేశాయి.

చారిత్రాత్మకమైన ఈ ఒప్పందంపై క్రెమ్లిన్ భవనంలో సాయంత్రం మూడుగంటలకు సంతకాలు జరిగాయి.

బీహార్‌లోని బిర్లా క్షేత్రంలో 60 ఎకరాలు ఆక్రమణ

పాట్నా, ఆగస్టు 12

దర్భాంగాజిల్లాలో బిర్లాలకు చెందిన 60 ఎకరాల భూమిని కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు స్వాధీనం చేసుకున్నారు. బిర్లాలకు చెందిన మహమదపూర్ క్షేత్రంలోని 60 ఎకరాల భూమిని శ్రీ డి. సి. సింగ్ నాయకత్వాన ఆక్రమించుకోవటం జరిగిందని రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నిన్న ఒక ప్రకటనలో తెలియచేసింది.

గయా జిల్లాలోని బోర్క గ్రామంలో పార్లమెంటు సభ్యులు మహంత్ సూరజ్ ప్రకాశ్‌కుచెందిన 90 ఎకరాలభూమిని స్థానిక కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ లాల్ నారాయణ్‌సింగ్ నాయకత్వాన ఆక్రమించుకున్నారు.

మహంతులు అక్రమంగా తమ స్వాధీనంలో వుంచుకున్న 400 బీఘాల భూమిని, సంతాల్ పరగణాల జిల్లాలోని మేహియా గ్రామంలో భూమిలేని రైతులు ఆక్రమించుకున్నారు.

మాంఘీర్‌జిల్లాలోని ధారియాన్‌గ్రామంలో 125 ఎకరాల భూమిని కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యులు శ్రీ భోలా ప్రసాద్ నాయకత్వాన ఆక్రమించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ భోలాప్రసాద్ మరో 300మందితో కలిసి అరెస్టు అయ్యారు.

రాష్ట్రంలో కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన మొత్తం 2 వేల ఎకరాలను ఆక్రమించుకోవటం జరిగింది.

547 మంది అరెస్టు

బీహార్‌లో మొత్తం 547 మందిని అరెస్టు చేయటం జరిగిందని ముఖ్యమంత్రి శ్రీ దరోగ రాయ్ నేడిక్కడ పత్రికా విలేకరులకు తెలియచేశారు.

అరెస్టు అయినవారిలో కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు 287 మంది యస్. యస్. పి 217, పి. యస్. పి. 17 మంది వున్నారని

(మిగతా 2వ పేజీలో)

ప్రభుత్వ బంజర్లలో ఐదు కొత్త గ్రామాల ఆవిర్భావం

పాట్నా, ఆగస్టు 12

భూ ఆక్రమణ ఉద్యమం సందర్భంగా బీహార్ కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు ఆక్రమించిన ప్రభుత్వ భూముల్లో 5 కొత్త గ్రామాలు వెలిశాయని రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది.

పాట్నా జిల్లా రాజ్‌గిర్, సీటావా, మహల్ పురజాముల వద్ద, గయాజిల్లా భూదాన్ బీగాలవద్ద ఈ కొత్త గ్రామాలు వెలిశాయని కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి తెలియచేశారు.

ఈ ప్రాంతంలో మొత్తం 129 ఎకరాల ప్రభుత్వ బంజర్లను ఆక్రమించుకోవటం జరిగిందని తెలిపారు.

సింగ్‌భం జిల్లాలో కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తల నాయకత్వాన గిరిజనులు 165 ఎకరాలను ఆక్రమించారని చెప్పారు.

పాట్నా జిల్లా నేఖెరా గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు తాము అంతకుముందు ఆక్రమించిన 162 ఎకరాల భూమిని భూమిలేనివారికి పంచి పెట్టారు.

ముజఫర్‌పూర్ జిల్లా శక్తి గ్రామంలో 25 ఎకరాలను ఆక్రమించారు.

పాట్నా జిల్లా బూర్హాలో 68 ఎకరాలను, గయా జిల్లా దౌక్కాగిర్ వద్ద 50 ఎకరాలను ఆక్రమించారు.

ఆంధ్ర మహిళా సభకురు. 37,500 గ్రాంటు

హైదరాబాద్, ఆగస్టు 12 సహాయార్థం భారత ప్రభుత్వం రు. 37,500 హైదరాబాద్‌లోని ఆంధ్ర మహిళా సభ గ్రాంటు రూపంలో మంజూరు చేసింది.



భూ ఆక్రమణ సందర్భంలో

శ్రీ డాంగేకు రాజేశ్వరరావుచే పార బహూకృతి

ఖమ్మంజిల్లా పరిషత్ ఎన్నికలు తిరిగి వాయిదా

హైదరాబాద్, ఆగస్టు 12

ఖమ్మంజిల్లా పరిషత్ అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికలను కోరంలేని కారణంగా నేడు తిరిగి వాయిదా వేసినట్లు ఇక్కడికి అందిన వార్తలవల్ల తెలుస్తూంది.

ఇదే కారణంగా ఎన్నికలను నిన్న వాయిదావేసిన విషయం పాఠకులకువిదితమే

14 రోజుల నోటీసు యిచ్చిన అనంతరం తిరిగి ఎన్నికల తేదీని ప్రకటించటం జరుగుతుందని పంచాయతీరాజ్ అభివృద్ధి అధికారి తెలియచేశారు

భూ ఆక్రమణకు కాంగ్రెస్ నాయకత్వం వహించాలి

శశి భూషన్ ప్రభృతుల డిమాండ్

న్యూఢిల్లీ, అగస్టు 12

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో నేడు భూ ఆక్రమణ ఉద్యమంపై జరిగిన చర్చ వాదోపవాదాలకు దారి తీసింది. సభ్యులు కొందరు భూ ఆక్రమణ ఉద్యమానికి మద్దతు ప్రకటించగా మరి కొందరు చట్ట వ్యతిరేక చర్య అని ఆరోపించారు

(శ్రీయుతులు శశిభూషణ్, శంకరానంద బి దాసూ ప్రభృతులు ఉద్యమాన్ని బల

(మిగతా 2వ పేజీలో)

హైదరాబాదులో 4 గురి అరెస్టు

హైదరాబాద్, ఆగస్టు 12

రేపు ప్రారంభం కానున్న ఇండ్లస్థలాల ఆక్రమణ ఉద్యమం దృష్ట్యా నేడు పోలీసులు కమ్యూనిస్టుపార్టీ, ఎ. పి. టి. యు. సి. కార్యాలయాలపై దాడిచేసి నగర కార్మిక నాయకుల్లను, రాష్ట్ర విద్యార్థి సమాఖ్య నాయకుని, నగర పార్టీ కార్యాలయ కార్యదర్శిని అరెస్టు చేశారు.

ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్ కార్మికుల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పార్థసారథి, యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వీరాస్వామి ప్రాగాటూల్స్ కార్మికుల యూని

(మిగతా 2వ పేజీలో)

డి.యస్. మూవీస్
పచ్చని సంసారం
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: పి. లక్ష్మీదీపక్
నిర్మాత: జి. నారాయణ
ఫోటోగ్రఫీ: యస్. వెంకటరత్నం
సంగీతం: ఎస్. పి. కోదండపాణి
లక్ష్మీ ఫిలింస్
LAKSHMI

నేడే విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం!
14, 15, 16 తేదీలలో ఉదయం ఆటలు
భమిడిపాటి సత్యనారాయణమూర్తి అండ్ సన్స్
భవానీ ఫిలింస్ వారి
మాయని మమత
దర్శకత్వం: కమలాకర కామేశ్వరరావు బి.ఎ.
నిర్మాత: భమిడిపాటి జానకమ్మ సంతులు
నిర్వహణ: యస్. యత్. యస్. శాస్త్రి
పూర్ణా రిలీజ్
NAVRANG

రాష్ట్రంలో 50 లక్షల ఎకరాల బంజర్లు

శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి ప్రకటన; ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై విమర్శ

విజయవాడ, ఆగస్టు 12

ఫారెస్టు బంజర్లతో కలుపుకుని ప్రభుత్వ బంజరు భూములు మొత్తం 50 లక్షల యకరాలు వుండగా, పంపిణీ చేసేందుకు భూమిలేదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చేసిన ప్రకటన ఆశ్చర్యకరంగా వున్నదని, భూ ఆక్రమణోద్యమ కార్యాచరణ కమిటీ కన్వీనర్ శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి చేసిన ప్రకటన పూర్తి అవాస్తవమైనవి. సత్యదూరమైనది. ప్రజలను తప్పుదోవ పట్టించి. బ్రహ్మాండమైన ఉద్యమంపై అభాండాలు వేసేందుకు ఉద్దేశింపబడిందని శ్రీ యల్లమందారెడ్డి అన్నారు.

ప్రభుత్వం వద్ద నున్న 20 లక్షల ఎకరాల భూమిని ఎప్పుడో పంపిణీ చేయటం జరిగిందని ముఖ్యమంత్రి చేసిన ప్రకటన వాస్తవం కాదని శ్రీ రెడ్డి అన్నారు.

రాష్ట్రంలో సాగుకు లాయకైన ప్రభుత్వ బంజరు భూమి 40 లక్షల మేరకు వున్నది. ప్రజలకు చాలకాలం క్రితమే తెలిసిన ఈ సమాచారాన్ని ప్రభుత్వమే అందచేసిందని శ్రీ యల్లమందారెడ్డి తెలియచేశారు.

20 లక్షల యకరాల భూమిని పంచి పెట్టటం జరిగిందని అనుకున్నా మిగిలిన 20 లక్షల ఎకరాల విషయ మేమిటని శ్రీ యల్లమందారెడ్డి ప్రశ్నించారు. ఏదో ఒక సాకు చెప్పి 'ఈ భూములన్నింటిని పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిరాకరిస్తున్న విషయం వాస్తవం కాదా? పైగా ఫారెస్టు భూముల పేరుతో మరొక 10 లక్షల ఎకరాల ఫారెస్టు బంజరు భూములున్నాయి. ఇటీవల శాసనసభ సమావేశంలో లక్షల ఎకరాల పైగా ప్రభుత్వ బంజరు భూస్వాముల ఆక్రమణ క్రింద వున్నదని రెవిన్యూమంత్రి ప్రకటించారు, భూస్వాములను ఈ భూములనుండి తొలగించి భూమి లేని వారికి ఈ భూమిని పంపిణీచేసే విషయమేమిటని శ్రీ రెడ్డి తన ప్రకటనలో ప్రశ్నించారు.

వాస్తవానికి రాష్ట్రంలో అనేక లక్షల యకరాల భూమి భూస్వాముల అక్రమ ఆక్రమణ క్రింద వున్నదని అన్నారు.

20 లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేయడం జరిగిందనటం కూడా పూర్తిగా వాస్తవం కాదు, ఎందుకంటే ఈ భూములపై చాల భాగం రెగ్యులర్ పట్టా కాక ఎక్‌సాల్, టెంపరరీ పట్టాలను మాత్రమే యివ్వటం జరిగింది, అనేక సందర్భాలలో బినామీ పేర్లతో భూస్వాములు ఈ పట్టాలు సంపాదించుకున్నారు. ఫారెస్టు బంజర్లతో కలిపి మొత్తం 50 లక్షల యకరాల బంజరు భూమి వున్నదని శ్రీ రెడ్డి తెలియచేశారు.

ప్రభుత్వానికి సంబంధించిన భూమివున్నదని చూపించినట్లయితే, దానిని పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా వున్నదని ముఖ్యమంత్రి అన్నారు, ఇది చాలా హాస్యాస్పదంగా వున్నదని శ్రీరెడ్డి అన్నారు. భూమిలేని పేదలు సంవత్సరాం తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ విజ్ఞప్తులు పిటీషన్లు పెట్టుకుంటూ తిరుగుతున్నా ఫలితం లేకుండా వున్నది,

భూమి ఆక్రమణ, సాగు జరుగుతున్న ప్రాంతాలలో, భూమిలేని అమాయక పేదలను అరెస్టు చేసేందుకు, లాఠీఛార్జి చేసేందుకు పోలీసులను పంపేబదులు ప్రభుత్వం యిప్పుడైనా రెవిన్యూ ఫారెస్టు, పి.డబ్ల్యు.డి అధికారులను బంజర్ల పంపిణీకి పంపవచ్చునని అన్నారు.

భూస్వాములు, ప్రభుత్వ అధికారులు భూమిలేని పేదలను బాధిస్తూ, నిర్బంధిస్తున్నారు. పోరాటంవలననే ప్రభుత్వంలో మంత్రిగావున్న శ్రీ పురుషోత్తమరెడ్డి వంటి భూస్వాములను, అక్రమంగా ఆక్రమించుకున్న భూములనుండి బయటకు గెంటటం సాధ్యమయిందని శ్రీ యల్లమందారెడ్డి పేర్కొన్నారు.

ఆందోళన, పోరాటాల ద్వారానే భూమి లేని పేదలు భూమి సంపాదించుకోగలరని. చరిత్ర, అనుభవం తెలియచేస్తున్నది. అయితే రాష్ట్రంలోని భూసంస్కరణల గతి ఏమయిందో చెప్పకుండా ముఖ్యమంత్రి జాగ్రత్తగా దాట వేశారని శ్రీ యల్లమందారెడ్డి అన్నారు.

భూ గరిష్ట పరిమితి చట్టంక్రింద మన రాష్ట్రంలో ఒక్కొక్క వ్యక్తికి 300 యకరాలు వున్న విషయం వాస్తవం కాదా? అని భూ ఆక్రమణోద్యమ కార్యాచరణ కమిటీ కన్వీనర్ ప్రశ్నించారు. భూమిలేని పేదలకు పంపిణీ చేసేందుకు మిగులు భూమి సేకరణకై ఈ చట్టాన్ని సవరించే విషయ మేమిటని ఆయన ప్రశ్నించారు,

రాష్ట్రంలో కృతనిశ్చయంతోకూడిన పోరాటం విధిగా అవసరమనేది స్పష్టమని శ్రీ యల్లమందారెడ్డి పేర్కొన్నారు.

ఉద్యమాన్ని అణచివేసేందుకుప్రయత్నించే బదులు. కోర్కెలను ఆమోదించవలసిందిగా ముఖ్యమంత్రికి శ్రీ యల్లమందారెడ్డి విజ్ఞప్తి చేశారు, పోలీసుల ద్వారాను, నిర్బంధం ద్వారాను ఉద్యమాన్ని ముఖ్యమంత్రి అణచలేరని శ్రీ రెడ్డి స్పష్టం చేశారు.

కావలెను

రావూస్ మ్యాజిక్ స్లేట్‌లకు డీలర్లు మరియు కాన్వాసింగ్ ఏజెంట్లు కావలెను. 3 శాంపుల్ స్లేట్‌లకు రు. 2.50 పంపండి.

RAO'S MAGIC SLATES
PANCHAVA TI; MADRAS-31

కళాజగతి

(డ్రామా, సినిమా పక్షపత్రిక)

ఆగస్టు 15 విడుదల వెల: 35 పైసలు ఏజంట్లు కావలసిన కాపీలకు 25% తగ్గించుకొని సొమ్ము పంపవలెను.

కళాజగతి — రాజమండ్రి-2.

దక్షిణ మధ్య రైల్వే

విజయవాడ గూడ్స్‌షెడ్‌లో దక్షిణ మధ్య రైల్వే మొబైల్ క్లైమ్ ఆఫీసు 1970 ఆగస్టు 13, 14 తేదీలలో 10-00 గంటల నుండి 13-00 గంటల వరకు మరియు 14-00 గంటల నుండి 18-00 గంటల వరకు పనిచేయును.

విజయవాడ స్టేషన్‌కు బుక్‌చేసిన వస్తువులు మరియు పార్సెల్స్‌కు రు. 1000/- ల వరకు నష్టపరిహారం క్రింద పెండింగ్‌లో ఉన్న క్లైములను పై తేదీలలో విజయవాడ స్టేషన్‌లో పరిష్కరించబడును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు
సికింద్రాబాద్

PUB 171/70-71

రామచంద్రపురం మున్సిపాలిటీ

టెండరు నోటీసు

రామచంద్రపురం మున్సిపాలిటీకి కావలసిన యీ దిగువ సామాన్లు సప్లయిచేయుటకున్నూ, పనులు చేయుటకున్నూ సీల్డు టెండర్లు మున్సిపల్ సెక్రటరీ వారిచే గాని, వారి అనుమతిపొందిన వారిచేగాని ది. 29-8-1970 వ తేదీ సాయంత్రం గం|| 4-00 వరకు తీసుకొనబడు. అదేరోజు సాయంత్రం గం|| 4-30 లకు అప్పటికి హాజరుగా వున్న టెండరుదార్ల సమక్షమున సదరు టెండర్లు తెరవబడును. ఆయా అయిటముల కెదురుగా చూపబడిన షెడ్యూళ్ళ ఖరీదును. ధరావత్తు సొమ్ములను మున్సిపల్ ట్రెజరీలో జమకట్టి తగు రశీదులు పొంది టెండరుతోబాటు జతపర్చవలెను టెండరు షెడ్యూళ్లు మున్సిపల్ ఆఫీసు పనిచేయువేళలలో మేనేజరుగారి వద్ద నుండి పొందవచ్చును. (టెండరు షెడ్యూళ్లు పొందుట, ధరావత్తులు చెల్లించుట ది. 28-8-1970 వ తేదీలోగా జరుగవలెను.)

వరుస నెంబరు	పని వివరము	షెడ్యూలు ఖరీదు	ధరావత్తు రూ.
1.	టౌన్ ప్లానింగ్ సామాన్లు సప్లయి	రూ. 1.00	100.00
2.	స్టీలు ఫర్నిచరు సప్లయి	1.00	200.00
3.	ట్యూబ్ వెల్స్ క్రొత్తవి వేయుట, పాతవి తీసి మరల వేయుట, పైపు మరల కోతకు	1.00	25.00
4.	నాలుగు చెత్తబండ్లు సప్లయి	1.00	325.00

(ఇతర వివరములు మున్సిపల్ ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును.)

(సం.) కె. ఏ. సూర్యనారాయణ,
సెక్రటరీ ఇన్‌ఛార్జి.
రామచంద్రపురం మున్సిపాలిటీ

బందరురోడ్డుపై లారీ ప్రమాదం, ఒకని మృతి

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఆగస్టు, 11

స్థానిక రామమోహన్ లైబ్రరీ వద్ద నేటి రాత్రి 10-30 గంటలకు జరిగిన లారీ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మరణించారు, గాయపడిన ఏడుగురిని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. వారిలో ఇరువురి పరిస్థితి ప్రమాదంగా వుంది, లారీ నెంబరు ఎం.డి.జె4281.

ఈ లారీ లబ్బీపేటలో తౌడులోడ్ చేసుకొని మంచివేగంతోవస్తూ, ట్రాఫిక్ కంట్రోల్ డ్రమ్ము పైకెక్కడంతో తల్లక్రిందులుగా పడిపోయింది, ఈ లారీ రాయవేలూరు వెళ్ళవలసింది,

లారీపై నున్న 9 మంది కూలీలు పడిపోయారు. వారిలో ఒకరు అక్కడికక్కడే మరణించారు. గాయపడిన మరో ఏడుగురు కూడా లారీ కూలీలే.

భూ ఆక్రమణ పోరాట సంరంభం

(1 వ పేజీ తరువాయి)

మంగళగిరిలో 2 వేలమంది ప్రదర్శన

మంగళగిరి, ఆగస్టు 11

భూ ఆక్రమణ పోరాటాన్ని పురస్కరించుకొని మంగళగిరిలో నేడు తాలూకా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన 2 వేల మందితో ఉత్తేజకరంగా ప్రదర్శన జరిగింది. ప్రదర్శన అనంతరం 4 వేల మందితో బహిరంగసభ జరిగింది.

మంగళగిరి, నూతక్కి, పెదవడ్లపూడి, కంతేరు, యర్రబాలెం, వడ్డేశ్వరం, ఆత్మకూరు, కొలనుకొండ తదితర గ్రామాల నుండి పేదరైతులు, వ్యవసాయ కార్మికులు విరివిగా వచ్చి ప్రదర్శనలో పాల్గొన్నారు.

ఊరేగింపులో రిక్షా కార్మికులు, కాపీ కార్మికులు, చేనేత కార్మికులు మోటారు కార్మికులు వారి వారి బేనర్లతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఊరేగింపు గ్రామంలో ఉత్సాహపూరిత వాతావరణం కలిగించింది. బంజర్లు ఆక్రమించాలని, ఇండ్లస్థలాలు ఆక్రమించాలని దేవస్థానం స్థలం, ఆక్రమణ దారులకే యివ్వాలని, భూ పోరాటం జయప్రదం కావాలనే నినాదాలతో గ్రామం మార్మోగిపోయింది. అరుణ పతాకాల రెపరెపలతో గ్రామ వీధులు అరుణారుణమైనవి.

ప్రదర్శకులు ఆయా గ్రామాల బంజరు సమస్య గురించి. యిండ్ల స్థలాలు గురించి డిప్యూటీ తహాశీలు దారుకు మెమోరాండం యిచ్చారు.

ఊరేగింపు అనంతరం బహిరంగసభకు శ్రీ చిమ్మన నాగభూషణం అధ్యక్షత వహించారు. సభ ఉద్దేశాలను శ్రీ వీటా సూర్యనారాయణ వివరించిన అనంతరం సభలో విజయవాడ సిటీ కమ్యూనిస్టుకమిటీ నాయకుడు శ్రీ ఎల్.కనకయ్య, ఆకుల శివరామకృష్ణయ్య రాష్ట్రకమ్యూనిస్టు నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ, రైతుసంఘ కార్యదర్శి, శ్రీ వానిరెడ్డి మల్లిఖార్జునరావు, తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి. పంచాయతీ సమితి ఉపాధ్యక్షుడు శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్యలు ఉపన్యసించారు.

శ్రీకృష్ణ సభలో మాట్లాడుతూ ఈనాడు దేశంలో ఏ రాజకీయపార్టీ భవిష్యత్తు ఏమిటో తేల్చుకొనవలసిన అవసరం ఏర్పడ్డది. వేలు లక్షల యకరాలు ప్రభుత్వాన్ని లోబర్చుకొని టాటాలు, బిర్లాలు ఆక్రమించుకొన్నారు, వేలు, లక్షల యకరాలు ఆక్రమించుకొన్న పెట్టుబడిదారులు. రాజాలు మాజీ రాజాల తరుపున వుండేదీ, పేద ప్రజల తరుపునవుండేదీ తేల్చుకోవలసిన స్థితి ఈ భూ సమస్య కలిగించింది,

కమ్యూనిస్టుపార్టీ సరైనకాలంలో భూ సమస్య పరిష్కారానికి ఉద్యమం ప్రారంభించిందని ఆయన ఉద్ఘాటించారు.

కనిగిరిలో

కనిగిరి, ఆగస్టు 12

ఒంగోలుజిల్లా, కనిగిరి తాలూకా కేంద్రంలో నిన్న 600 మంది వ్యవసాయ కార్మికులు ప్రదర్శన జరిపారు.

ప్రదర్శన తాలూకా కమ్యూనిస్టుపార్టీ ఆఫీసునుండి బయలుదేరింది,

'భూములు యిస్తే పండిస్తాం, లేకపోతే ఆక్రమిస్తాం, భూ పోరాటం వర్ధిల్లాలి' అని ప్రదర్శకులు నినాదా లిచ్చారు.

ప్రదర్శనకు తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ గురుస్వామిరెడ్డి. శ్రీయుతులు జఫర్, అమీర్, భీమయ్య తాలూకా వ్యవసాయ కార్మిక నాయకులు శ్రీ కోటిరెడ్డి, శ్రీ వెంకటేశ్వరరెడ్డి నాయకత్వం వహించారు.

పట్టణంలో ప్రధాన వీధులలో ప్రదర్శన జరిగిన తర్వాత, తాలూకా ఆఫీసువద్ద కనిగిరి తహసీల్దారుకు మెమోరాండం ఇచ్చారు.

బొంబాయి, ఆగస్టు 11

మహారాష్ట్ర శాసనసభలో శ్రీ నాయక్ మంత్రివర్గంపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం 177.48 ఓట్లతో వీగిపోయింది.

విజయవాడలో ఇళ్ల స్థలాల ఆక్రమణ

విజయవాడ, ఆగస్టు 12

ఆగస్టు 15న భూ ఆక్రమణపోరాట సందర్భంగా విజయవాడలో ఇళ్ళ స్థలాల ఆక్రమణకు పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యక్రమం తీసికొంది.

15 వ తేదీన సత్యనారాయణపురం రైల్వే స్టేషన్‌కు ఎదురుగానున్న వెంకటేశ్వర మాన్యం ఇళ్ళ స్థలాల ఆక్రమణ జరుగుతుంది. దీనికి పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చలసాని వెంకటరత్నంనాయకత్వంవహిస్తారు.

16 వ తేదీన పట్టణ కమ్యూనిస్టు సమితి సహాయకార్యదర్శి, కృష్ణా డివిజన్ ఆర్.టి.సి కార్యదర్శి అయిన శ్రీ వెల్లంకి సుబ్బారావు నాయకత్వాన పట్టణంలో ఇళ్ళ స్థలాల ఆక్రమణ సాగుతుంది.

గుజరాత్‌లో 821 మంది అరెస్టు

(మా అహమ్మదాబాద విలేకరి)

అహమ్మదాబాద్, ఆగస్టు 11

గుజరాత్‌లో కమ్యూనిస్టుపార్టీ, కిసాన్ సభల ఆధ్వర్యాన నాలుగు ప్రదేశాలలో భూ ఆక్రమణల సందర్భంగా 821 మంది సత్యాగ్రహులను ఈ నెల 9 న అరెస్టు చేశారు.

బల్సార్‌జిల్లా సరక్‌పూర్‌లోనే 552 మంది అరెస్టయ్యారు. ఇక్కడ భూ ఆక్రమణ పోరాటానికి జిల్లా పార్టీ కార్యదర్శి, రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీ బాబూభాయ్ పాత్‌పుక్ నాయకత్వం వహించారు.

ఈ పోరాటంలో 300 బీగాల భూమి ఆక్రమించారు. సూరత్‌లో సూరత్ మున్సిపాలిటీకి చెందిన గోతకుది, జిల్లామెహాన్ ప్రాంతాలలో పేద ప్రజలు నివేశన స్థలాల ఆక్రమణ సందర్భంగా 101 మంది అరెస్టయారు. దీనికి శ్రీ బాబూభాయ్ భగత్ నాయకత్వం వహించారు.

బరోడాలో మహారాజా గైక్వాడ్‌కు చెందిన 12 చదరపు మైళ్ళ విస్తీర్ణంగల భూమి ఆక్రమణకు ప్రయత్నించిన సందర్భంగా 38 మందిని అరెస్టు చేశారు. గుజరాత్‌లో హితేంద్ర దేశాయ్ మంత్రి వర్గంలో మహారాజా గైక్వాడ్ ఆరోగ్యమంత్రి. ఈ భూమంతా మహారాజా లక్ష్మీనివాస్ భవంతి సమీపంలో వుంది.

ఈ ఆక్రమణ పోరాటానికి గుజరాత్ పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ దినబంధు త్రివేది నాయకత్వం వహించారు.

5 వేల ఎకరాల ఆక్రమణకు నిర్ణయం

గుజరాత్ రాష్ట్రవ్యాపితంగా భావనగర్, జామ్‌నగర్, కచ్, సురేంద్రనగర్, బల్సార్, సూరత్, బరోడా, అహమ్మదాబాద్ జిల్లాలలో 5 వేల ఎకరాలను ఆక్రమించాలని గుజరాత్ కమ్యూనిస్టుపార్టీ, కిసాన్ సభలు నిర్ణయించాయి. ఇందుకు వేలాది కార్యకర్తలను సమీకరించారు. మూడు దశలలో ఈ పోరాటం జరుగుతుంది. 2 వేలకు పైగా వలంటీర్లు అరెస్టులు కావటానికి సంసిద్ధులుగా ఉన్నారు.

తమిళనాడులో 5000 మంది అరెస్టు

తమిళనాడులో మొత్తం 5000 మంది కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలను అరెస్టు చేశారు.

తిరుచిరాపల్లి జైలులో నిర్బంధింపబడి వున్న శ్రీ మనలి కందస్వామి. శ్రీ ఎ.యస్. అయ్యంగార్‌కు అస్వస్థతగా వున్నందున ఆస్పత్రికి తరలించారు.

నిన్న రాత్రి మరో 260 మంది కార్యకర్తలను అరెస్టు చేశారు.

అన్నారు.

జగ్‌జీవన్‌రామ్ భూముల పంపిణీ

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జగ్‌జీవనరామ్‌కు వున్న అన్ని భూములను ఆగస్టు 20 వ తేదీన భూమిలేని పేదలకు పంచడం జరుగుతుందని యస్. యస్. పి. జాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీ బోల్లాప్రసాద్ సింగ్ అన్నారు.

ఆగస్టు 15 నాటికి ఐచ్ఛికంగా ఆయనకున్న భూములన్నింటినీ శ్రీ జగ్‌జీవన్ రామ్ యివ్వకపోతే ఆగస్టు 20 న పంపిణీ చేయటం జరుగుతుందని అన్నారు. శ్రీ జగ్‌జీవన్ రామ్‌కు రాంచీలో పాటు వివిధ ప్రదేశాలలో 100 ఎకరాల భూమి వున్నదని ఆయన అన్నారు.

మహారాష్ట్రలో

దక్షిణ బొంబాయిలో ఇండ్లస్థలాల ఆక్రమణకొరకు వెళుతున్న 34 మంది సి.పి.ఐ, యస్. యస్. పి. కార్యకర్తలను నేడు పోలీసులు బొంబాయిలో అరెస్టు చేశారు.

ఇప్పటివరకు బొంబాయిలో రెండు పార్టీలకు చెందిన 110 మంది వాలంటీర్లను అరెస్టు చేశారు.

దక్షిణ బొంబాయిలో అరెస్టుఅయిన వాలంటీర్లకు విధించిన జరిమానాను చెల్లించేందుకు నిరాకరించినందు వలన 7 రోజుల జైలుశిక్షను అడిషనల్ చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ విధించారు.

ప్రధానమంత్రికి సవాల్

భూ ఆక్రమణోద్యమం రాజ్యాంగ విరుద్ధం, చట్ట వ్యతిరేకమైనదని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ చేసిన ప్రకటనను పి. యస్. పి. సహాయ కార్యదర్శి శ్రీ సురేంద్ర మోహన్ సవాల్ చేశారు.

భూసంస్కరణలకు సంబంధించిన చట్టాలను ధనికరైతులు నిరంతరం ఉల్లంఘిస్తున్నారని న్యూఢిల్లీలో ఒక ప్రకటన చేస్తూ శ్రీ సురేంద్రమోహన్ పేర్కొన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో 2 వేలమంది అరెస్టు

ఉత్తరప్రదేశ్‌లో భూ ఆక్రమణోద్యమం సందర్భంగా మొత్తం 4,281 మందిని అరెస్టుచేశారు,

అరెస్టు అయినవారిలో కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు 1614 మంది వున్నారు, మిగిలినవారు యస్. యస్. పి., పి. యస్. పి. లకు చెందినవారు,

ఉత్తరప్రదేశ్‌లో వామపక్ష పార్టీల వలంటీర్లు 2,500 ఎకరాలు ఆక్రమించారని భూ ఆక్రమణోద్యమ కార్యాచరణ కమిటీ కన్వీనర్ చెప్పారు.

పుదుచ్చేరిలో నిషేధాజ్ఞలు

కమ్యూనిస్టుపార్టీ ప్రారంభింప తలపెట్టిన భూఆక్రమణదృష్ట్యా పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతమంతటా 144 సెక్షన్‌ను పుదుచ్చేరి ప్రభుత్వం విధించింది,

ఈ నిషేధాజ్ఞలు 15 రోజులపాటు అమలులో వుంటాయి.

స్వాతంత్ర్యదినోత్సవంనుండి భూములను ఆక్రమించుకొనేందుకు సన్నాహంగా ఆగస్టు 13 వ తేదీన ప్రదర్శనలు జరపాలని కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించింది.

కటకటాల వెనుక పసిబిడ్డలు

భూ ఆక్రమణోద్యమం సందర్భంగా అరెస్టుచేసి జిల్లాజైళ్ళలోవుంచిన 111మందిలో 12 మంది మహిళలు వున్నారు. మహిళల వెంట పసిబిడ్డలు కూడా వున్నారు. డెహ్రాదూన్‌కు అందిన వార్త ఈ విషయం తెలిపింది.

రాజస్థాన్

జూలై 1 న భూ ఆక్రమణోద్యమం ప్రారంభమైన దరిమిలా రాజస్థాన్‌లో 315 మందిని అరెస్టు చేసినట్లు ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

వీరిలో 308 మంది కమ్యూనిస్టుపార్టీకి, మిగతా ఏడుగురు పి. ఎస్.పి.కి చెందినవారు.

ఝలావార్ జిల్లాలోని భవాని మండీలో జైపూరియా కాటన్ మిల్లులోని 500 బీఘాల భూమి ఆక్రమణకై లోపలికి ప్రవేశించడానికి యత్నించిన 20 మంది ఎస్. ఎస్. పి. కార్యకర్తలకు, మిల్లువారికి జరిగిన ఘర్షణలో ముగ్గురు గాయపడ్డారు.

పుదుచ్చేరిలో 140 మంది అరెస్టు

కరైకాల్, ఆగస్టు 12

కమ్యూనిస్టుపార్టీ కొనసాగిస్తున్న భూ ఆక్రమణ ఉద్యమం సందర్భంగా పాండిచ్చేరీలో పార్టీ శాసన సభ్యులు డాక్టర్ ఎన్. రంగనాధన్‌తో సహా 140 మంది కార్యకర్తలను నేటి వుదయం అరెస్టు చేశారు.

అరెస్టయిన వారిలో పాండిచ్చేరి మాజీ మేయర్లు శ్రీయుతులు వి. నారాయణస్వామి. వైద్యలింగంలు వున్నారు.

కేంద్ర పాలిత ప్రాంతమైన పాండిచ్చేరి అంతటా నిన్న నిషేధాజ్ఞలను విధించారు. ఈ ఉత్తరువులు 15 రోజులపాటు అమలులో వుంటాయి.

దాహీర్‌లో నిషేధాజ్ఞలను ఉల్లంఘించి పాదయాత్రకు పూనుకున్న 50 మంది కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలను పోలీసులు తమ వ్యాన్లలో ఎక్కించుకొని, 11 కిలోమీటర్ల దూరంలో వదలి వచ్చారు. కార్యకర్తలను పోలీసులు లాఠీలతో కొట్టారని, మద్రాసులోని పార్టీ కార్యాలయానికి పాండిచ్చేరీనుండి అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ఆగస్టు 13న ప్రదర్శనలు జరపాలని పాండిచ్చేరి కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించింది.

పాండిచ్చేరిలో డి. యం. కె. కమ్యూనిస్టు పార్టీల మిశ్రమ ప్రభుత్వం వుంది.

రాజమండ్రిలో మున్సిపల్ స్థలాల ఆక్రమణ

రాజమండ్రి, ఆగస్టు 12

కమ్యూనిస్టుపార్టీ పిలుపుమేరకు రాజమండ్రి పట్టణ కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ అందాల సూర్యారావు నాయకత్వాన శ్రీయుతులు మూర్తి సూర్యారావు, యం. రామచంద్రరావు, వి. సూరి, యం. అప్పలస్వామి, అప్పారావులు పట్టణంలోని మునిసిపాలిటీ స్థలాలను ఆక్రమించారు.

గుడిసెల నిర్మాణానికి మునిసిపాలిటీ స్థలాలను ఆక్రమించుకొన్నందుకు పోలీసులు వారిని అరెస్టు చేశారు.

భూపోరాటంపై చర్చకు స్పీకర్ సుముఖత

న్యూఢిల్లీ, ఆగస్టు 12

భూ ఆక్రమణ ఉద్యమంపై లోక్‌సభలో చర్చ జరగటం మంచిదేనని తాను భావిస్తున్నానని స్పీకర్ శ్రీ జి. యస్. థిల్లాన్ నేడు సభలో అన్నారు.

భూ పోరాటంపై సావధాన తీర్మానం నోటీసులు తనకు అందాయని ఆయన అన్నారు. నేడు వాణిజ్య సలహాసంఘం సమావేశం అనంతరం ఈ విషయంలో ఒక నిర్ణయం తీసుకోబడుతుం దన్నారు.

భూ పోరాటంపై చర్చజరపాలని డిమాండ్ చేస్తున్న సభ్యులు సహనం వహించాలని శ్రీ థిల్లాన్ కోరారు.

భూ ఆక్రమణపోరాటం చాల ముఖ్యమైన విషయమనీ, నరావిలంబనం పరిత్యజించి దానిపై చర్చ జరపాలనీ కమ్యూనిస్టు సభ్యులు శ్రీ హిరేన్‌ముఖర్జీ డిమాండ్ చేశారు.

శ్రీ యస్. యం. బెనర్జీ, (కమ్యూనిస్టు), శ్రీ శివచంద్రయ్యా (యస్.యస్.పి) తదితర సభ్యులు ఆయనను బలపరిచారు.

పాక్, చైనాల దాడి

న్యూఢిల్లీ, ఆగస్టు 12

చైనా సహాయంతో పాకిస్తాన్ భారత దేశంపై దాడి చేయటానికి అవకాశాలులేవు అని చెప్పలేము రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడు లోకసభలో లిఖిత పూర్వకంగా సమాధాన మిచ్చారు.

పాకిస్తాన్ చైనా సహాయంతో ఇండియాపై దాడి చేయటానికి అవకాశముందా అన్న శ్రీ అబ్దుల్ గనిదార్ ప్రశ్నకు సమాధానమిస్తూ పై విషయాన్ని తెలియచేశారు.

మరో ప్రశ్నకు సమాధానమిస్తూ చుంబి నదిలోయ దగ్గర చైనీయుల కార్యకలాపాలను ప్రభుత్వ గమనిస్తుందని శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు.

ఈ విషయం కేంద్ర ప్రభుత్వం అస్సాం ప్రభుత్వానికి తెలియజేసింది. దేశభద్రతదృష్ట్యా సరిహద్దులో జరుగుతున్న కార్యకలాపాలను గమనిస్తుందనీ, వీటిని నివారించటానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొందని శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు.

ఫెర్నాండెజ్‌కు సవాల్!

బొంబాయి, ఆగస్టు 11

బొంబాయిలో "దాంగే భూములను" వచ్చి ఆక్రమించుకోవల్సిందిగా శ్రీ దాంగే కుమార్తె, మహారాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి రోజా దేశ్‌పాండే నేడు ఎస్. ఎస్. పి ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జి ఫెర్నాండెజ్‌ను సవాలు చేశారు.

"బొంబాయిలో భారత కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ డాంగే భూములను ఎవరైనా ఆక్రమించాలని" ఇటీవల ఫెర్నాండెజ్ చేసిన వ్యాఖ్యను ప్రస్తావించి ఆమె పైవిధంగా సవాలు చేశారు, కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన జరుగుతున్న పవిత్రమైన భూ పోరాటాలంపై ఫెర్నాండెజ్ చౌకబారు ప్రచారం కోసం ఇంత దిగజారి ఎందుకు మాట్లాడుతున్నారో అర్థం చేసుకోవటం కష్టంగా ఉందని ఆమె అన్నారు.

ఈ పోరాటానికి ఇందిరాగాంధీ మద్దతు ఉందనీ, బొంబాయిలో దాంగే భూముల్ని ఆక్రమించమనేటటువంటి చౌకబారు ప్రకటనలు ఫెర్నాండెజ్ చేస్తున్నారు.

ఇలాంటి ఆరోపణలే చేస్తున్న 'శివసేన'నాయకుడు బాల్‌థాకరేకు, శ్రీ డాంగే ఇటీవల ఒకసభలో మాట్లాడుతూ, బొంబాయిలో తనకుందని చౌకబారు ప్రచారం జరుగుతున్న 'భూములు' 'బంగళాలు' అన్నిటినీ బహుమతిగా ప్రకటించిన విషయం శ్రీ ఫెర్నాండెజ్‌కు తెలిసే ఉంటుంది, అని శ్రీమతి రోజా దేశ్‌పాండే చెప్పారు,

"ఫెర్నాండెజ్‌కే గనక 'సోషలిస్టు'కు ఉండాల్సిన గౌరవం మర్యాద అణుమాత్రమైనా ఉన్నా ఆయన వెంటనేవచ్చి బొంబాయిలో దాంగే భూముల్ని ఆక్రమించుకోవాలి. లేదా బాధ్యతాయుతమైన నాయకుడిగా తాను చెప్పిన మాటల్ని ఉపసంహరించుకోవాలి" అని శ్రీమతి రోజా సవాలు చేశారు.

శశిభూషణ్ డిమాండ్

(1వ పేజీతరువాయి)

చరుస్తూ ప్రసంగించారు.

600 ఎకరాలు గల ఎస్. ఎస్. పి. సభ్యుడు

శ్రీ శశిభూషణ్ తమ ప్రసంగం కొనసాగిస్తూ భూ ఆక్రమణ ఉద్యమ సందర్భంగా కొన్ని పార్టీలు కొద్దిపాటి భూమిగల రాజకీయ నాయకుల భూములను ఆక్రమిస్తున్నారని, 600 ఎకరాలు గల ఒక ఎస్.ఎస్.పి సభ్యుడు. ఆందోళనలో పాల్గొన్నాడని వెల్లడించారు.

అందువల్ల పార్టీ ఉద్యమంలో చేరి నాయకత్వం వహించాలని ఆయన సూచించారు.

స్వార్థపరులు, అగ్రవర్ణాలవారు పేదల నుండి ఏ విధంగా భూమి కాజేశారో మరిచి పోరాదని భూ ఆక్రమణ ఉద్యమాన్ని వ్యతిరేకించినవారిని హెచ్చరించారు. మోసగించటం, తప్పుడు లెక్కలు వ్రాయటం తదితర అన్నివిధాల అక్రమ చర్యలతో పేదల భూములను స్వాహా చేస్తుండగా అందుకు వ్యతిరేకంగా ఎవరూ నోరు మెదప లేదని వారు అన్నారు.

శ్రీ ప్రేమ్‌చంద్ వర్మ మాట్లాడుతూ 1947 నుండి ఎవరు ఎంత భూమిని ఆక్రమించారో ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించి విచారణ జరిపించాలని అన్నారు.

పార్టీలోని ఒకవర్గం భూసంస్కరణలను అడ్డగిస్తున్నదనీ, భూ ఆక్రమణ ఉద్యమం ఆగదనీ అందువల్ల దాని నాయకత్వాన్ని పార్టీ స్వీకరించాలని అన్నారు.

శ్రీ బలబీర్‌సింగ్ మాట్లాడుతూ ఇటీవల కొత్త భూస్వామ్య వర్గం ఒకటి ఆవిర్భవించిందనీ వీరు అక్రమాల ద్వారానే భూములను సంపాదించారని అన్నారు.

ఈ సమస్యపై చర్చ వచ్చే మంగళవారం శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహమ్మద్ జవాబుతో ముగుస్తుంది.

చిన్న చిన్న కమతాలు గల పేదలను భూస్వాములు తొలగించినవిషయాన్ని శ్రీయుతులు మిశ్రా, తివారీ పూర్తిగా మరచిపోయి మాట్లాడుతున్నారని శ్రీ వి. దారువా అన్నారు.

భూములు, ఆస్తులపైగల కాలం చెల్లిన యాజమాన్యపు హక్కులను తీవ్రంగా ఎన్నడూ పరిశీలించలేదు. భూఆక్రమణ ఉద్యమానికి ప్రజల మద్దతువుంది అని శ్రీదారువా అన్నారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శులలో ఒకరైన శ్రీ వి. శంకరానంద మాట్లాడుతూ కొద్ది పేదల భూములను కాజేసిన వారే నేటి పరిస్థితులకు బాధ్యులని అన్నారు.

పేదలు ఇంకా ఏ మాత్రం లొంగి వుండలేరనీ కాంగ్రెస్‌పార్టీ కదలకుండా వున్నందువల్లనే ప్రతిపక్షపార్టీలు చొరవతో ముందుకు సాగాయని కాంగ్రెస్ కూడా కదిలి పనిచేయాలని శ్రీ సయ్యద్ అహ్మద్‌ఆగా అన్నారు.

నాయక్ వాగ్దాన భంగం

భూ ఆక్రమణ ఉద్యమాన్ని విమర్శించి నంతమాత్రాన సరిపోదనీ, భూ సమస్యను అత్యవసర ప్రాతిపదికపై పరిష్కరించాలని శ్రీ దేవురావుపటేల్ అన్నారు.

11 లక్షల ఎకరాల మిగులు భూమిని పంచి పెడతానని ప్రకటించిన మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ రెండు లక్షల ఎకరాలుకూడా పంచలేదనీ, భూ సంస్కరణలను అమలు పెట్టకుండా ముఖ్యమంత్రులు ఏమిచేస్తున్నట్లు? అని ఆయన ప్రశ్నించారు.

సిండికేట్ అడుగు జాడల్లో మిశ్రా

భూ ఆక్రమణ ఉద్యమానికి వాస్తవమైన ప్రాతిపదిక ఏదీ లేదని, భూముల విభజన యింకా జరుగకుండా జాగ్రత్త తీసుకోవాలని కమ్యూనిస్టులు, నక్సలైట్లు దేశంలో అరాచకాన్ని సృష్టిస్తున్నారని ఆరోపిస్తూ వారిపై నిషేధం విధించాలని ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్రీ ఎస్. ఎన్. మిశ్రా అన్నారు.

భూ సమస్య ఆక్రమణలద్వారా పరిష్కారం కాజాలదని శ్రీ కె. ఎన్. తివారి శ్రీ మిశ్రాను బలపరుస్తూ ప్రసంగించారు.

సోషలిస్టులు, కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీలో గల దళసుమంది వారి అనుచరులు భూ సమస్యను పరిష్కరించలేరని ఆయన అభిప్రాయపడ్డారు.

కాంగ్రెసు బయటా, లోనా గల మార్క్సిస్టులు భూమి, ఆస్తులపై గల యాజమాన్యపు హక్కు సోషలిస్టు వ్యతిరేకమైనదని రుజువు చేయలేరని ఆయన అన్నారు.

భూ సంస్కరణలను వ్యతిరేకించటం తన ఉద్దేశంకాదనీ పారిశ్రామికీకరణే పరిష్కారం మార్గమని ఆయన అన్నారు.

హైద్రాబాదులో అరెస్టులు

(1వ పేజీ తరువాయి)

(వీరిని ఎ. పి. టి. యు. సి. కార్యాలయములో ఉండగా) ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి సమాఖ్య అధ్యక్షులు శ్రీ అజీజ్‌పాషా, పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యాలయ కార్యదర్శి శ్రీ మహమ్మద్ యూనస్ (వీరిని నగర కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులో ఉండగాను) అరెస్టు చేసి తీసుకొని వెళ్ళినారు.

మైసూరు ముఖ్యమంత్రి నిరసన

బెంగుళూరు, ఆగస్టు 12

కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ కె. హనుమంతయ్య ఇటీవల మైసూరు పర్యటించిన సందర్భంగా చేసిన కొన్ని వ్యాఖ్యానాలపట్ల మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ తన నిరసనను తెలియజేశారు.



వరి పండించే వ్యవసాయదారులు

చీడలు తెగుళ్లవలన వచ్చే నష్టాన్ని ఆపుటకు వాడబడు

నాణ్యతగల బేయర్ క్రిమిసంహారక మందులు

4/162 (760)

వరికి వచ్చే అన్ని చీడలను తక్కువ ఖర్చుతో బాగా నివారించడానికి వాడండి.

ఫాలిడాల్

వరి పంట అగ్గి తెగులు వలన నాశనం కాకుండా వాడండి.

హినోసాన్

తెల్లకంకి తెగులు ఇతర అన్ని చీడల నివారణకు స్ప్రేయర్‌తో లేక మిస్టు బ్లోయర్‌తో చల్లండి.

లెబేసిడ్

ఎన్నడునూ ఫాలిడాల్, హినోసాన్, లెబేసిడ్‌లను వాటి ప్రతీ ప్యాక్‌తో వున్న కరపత్రాన్ని బాగా చదివి అందులో చెప్పిన ప్రకారం వాడండి.

వరికివచ్చే అన్ని చీడలు తెగుళ్ల నివారణకు మీరు బాగా నమ్మదగిన ఫాలిడాల్, హినోసాన్, లెబేసిడ్ మందులను స్ప్రే చేయండి.

రాజస్థాన్‌లో 60 వేల బీఘాల భూముల ఆక్రమణ

(విశాలాంధ్ర విలేకరి)

జైపూర్, ఆగస్టు 12

రాజస్థాన్ కమ్యూనిస్టుపార్టీ, కిసాన్ సభ, ఖేత్ మజ్దూర్ యూనియన్‌ల సంయుక్త కార్యాచరణ సంఘం నాయకత్వాన వివిధ జిల్లాలలో పేదరైతాంగం, వ్యవసాయ కార్మికులు సుమారు 60 వేల బీగాల భూములు ఆక్రమించారు.

గంగానగర్ జిల్లాలో ఆగస్టు 3 వ తేదీన సుమారు 520 మంది భూమిలేని కుటుంబాలవారు సుమారు 520 మొరబ్బాల (13,000 బీగాలు) భూమిని ఆక్రమించారు. రాయిసింగ్ నగర్, అనూప్‌ఘర్ మధ్య రాజస్థాన్ కాలవ పొడవునా ఈ భూములు వున్నాయి.

రైతులు ఎర్రజెండాలు, కొడవళ్లు ధరించి ఒంటెలపై ఎక్కివచ్చి, ఆ భూములను ఆక్రమించారు. ఇప్పుడు తాము ఆక్రమించిన భూములచుట్టూ కంచెవేస్తున్నారు.

ఈ ప్రాంతంలో లోగడ భూములు ఆక్రమించిన రైతాంగాన్ని బేదఖల్ చేస్తామని ప్రభుత్వం బెదిరించింది. అయితే వీరి రక్షణకు కూడా దళాలని భూపోరాట కార్యాచరణ కమిటీ నిర్ణయించింది. ఈ ప్రాంతంలోని పాత, కొత్త ఆక్రమణదారులతో ఒకసంయుక్తకమిటీఏర్పాటుచేయబడింది. భూమిలేని పేదలకు ప్రభుత్వం యీ ప్రాంతంలో కొంత భూమి యిచ్చింది. వాస్తవంగా భూములు లేనివారికి భూములు యిచ్చేందుకు కార్యాచరణ కమిటీ కొన్ని భూములను వేరే అట్టేపెట్టింది. ఎట్టి పరిస్థితిలోను భూమిలేని పేదల ఐక్యత చెడకుండా కాపాడబడుతూంది.

సుమారు వెయ్యిమంది కొత్త, పాత ఆక్రమణదారులు ఈ నెల 4 వ తేదీన, నంకేతాకొత్‌వద్ద తమను బేదఖల్ చేసినందుకు నిరసనగా ప్రదర్శన జరిపారు.

పేద రైతాంగంలో వెల్లివిరుస్తున్న ఉత్సాహం

అంత ముందు యీ భూపోరాట విజయంతో ఉత్సాహం పొందిన భూమిలేని పేదలు తమ జిల్లాలో సుమారు 6 వేల ఎకరాల భూమి ఆక్రమించారు. ఈ జిల్లాలో సుమారు 18,000 బీగాల భూమిని ఆక్రమించారు. రాష్ట్రవ్యాపితంగా గంగానగర్ జిల్లాలో 20 వేల బీగాల భూమి, అల్వార్‌లో 5 వేల బీగాలు, దుర్గాపూర్‌లో 10 వేల బీగాలు, పాలీలో 3 వేలు, భరత్‌పూర్‌లో 3 వేలు, చిత్తూర్‌ఘర్‌లో 3 వేలు, అజ్మీర్‌లో 10 వేల ఎకరాలు, ఉదయపూర్‌లో వెయ్యి, నాగౌర్‌లో వెయ్యి బీగాల భూమి మొత్తం 60 వేల బీగాల భూమిని ఆక్రమించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా కాంగ్రెసుతో అనుబంధం కలిగి వున్నప్పటికీ, భూపోరాటాన్ని అణచివేసే విధానాన్నే అమలుపరచారు.

భూగరిష్ట పరిమితి చట్టాన్ని ఆయన మంత్రివర్గం అమలు జరపలేదు సరికదా, పి. డి. చట్టాన్నికూడా ఉపసంహరించలేదు. వివిధ జిల్లాలకు భూపోరాటాన్ని అణచివేసే నిమిత్తం సాయుధ దళాలను పంపారు. జోద్‌పూర్ రాజా సోదరుడు శ్రీ అజిత్ సింగ్ (ఉన్నత సైనికాధికారి), మూహాన్ సింగ్, బహదూర్ సింగ్ చట్ట విరుద్ధంగా ఆక్రమించిన భూములను కాపాడవలసిందిగా సాయుధ దళాలకు ముఖ్యమంత్రి ఆదేశం యిచ్చారు. గంగానగర్ జిల్లాలో రాష్ట్రమంత్రి మనేఫూల్ సింగ్‌తో పాటు పలువురు భూస్వాములు చట్ట విరుద్ధంగా భూములు ఆక్రమించారు.

ముఖ్యమంత్రి మోహన్‌లాల్ సుఖాడియా ప్రజల ఆశలను అడియాసలు చేశారనీ, రాష్ట్రంలో భూసంస్కరణలు అమలు పరచడంలో విఫలులయ్యారనీ, అందుచేత ముఖ్యమంత్రి పదవినుండి ఆయన బర్తరపు చేయాలనీ రాజస్థాన్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీరామానంద్, ఎం. ఎల్. ఎ. ఈ నెల 5 వ తేదీన జైపూర్‌లో పత్రికాగోష్టిలో ప్రసంగిస్తూ డిమాండ్ చేశారు.

ప్రాంతీయ పార్టీల సంఘటనకు బిజూ పట్నాయక్ యత్నం

మద్రాసు, ఆగస్టు 10

దేశంలో ప్రాంతీయ అభివృద్ధి సమతూకంలో జరిగేట్లు అవసరమైన చర్యలు తీసుకునేందుకు ప్రాంతీయపార్టీలను ఐక్యపరచేందుకు ఒరిస్సా ఇండిపెండెంటు కాంగ్రెసు గ్రూపు నాయకుడు శ్రీ బిజూ పట్నాయక్ చొరవ తీసుకుంటున్నారు.

"ప్రాంతీయ పార్టీలమధ్య క్రియాశీలమైన సమన్వయ పద్ధతి" ఏర్పాటు చేసేందుకు, పట్నాయక్, డి. యం. కె. అధ్యక్షుడు, ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధితో యిటీవల సంప్రతింపులు జరిపారు. భారతదేశభవిష్యత్తు ఒక్క ప్రాంతీయ పార్టీల చేతిలో వుంటుందనీ, "అఖిలభారత పార్టీలు" ప్రజలలో స్థానంకాని, పలుకుబడి గాని లేవనీ, అందుచేత "వాటికి భవిష్యత్తు లేదనీ" అభిప్రాయపడ్డారు.

1972 ఎన్నికల తర్వాత సమిష్టి కార్యక్రమం ప్రాతిపదికపై కేంద్రంలో మిశ్రమ ప్రభుత్వాన్ని నెలకొల్పేందుకు తమిళనాడులో డి. యం. కె, ఒరిస్సాలో తన నాయకత్వంక్రింద నిర్వహించబడుతున్న కాంగ్రెసు, బంగ్లా కాంగ్రెసు, అకాలీదళ్, తెలంగాణా ప్రజాసమితి, తదితర ప్రాంతీయ పార్టీలు కలవవచ్చునని పట్నాయక్ చెప్పారు.

శ్రీ కరుణానిధితో ప్రాథమికంగా జరిపిన చర్చలలో తనకు మంచి ప్రోత్సాహం లభించిందని పట్నాయక్ అన్నారు.

ఇతర రాజకీయ పార్టీల నాయకులతో సంప్రదించి, ఒక సమిష్టి కార్యక్రమాన్ని రూపొందించేందుకు యీ సంవత్సరం చివరలో ఒక సదస్సు జరుపుతామని ఆయన అన్నారు. (ని. పి. ఎ.)

వెంకటగిరి సమితి అధ్యక్షుని ఎన్నిక

జమీన్‌దారీవర్గం కుట్ర నెగ్గిన వైనం

గూడూరు, ఆగస్టు 11

నెల్లూరు జిల్లా వెంకటగిరి పంచాయతీ సమితి ఎన్నికలు యిటీవల జరిగాయి. ఈ సమితిలో వెంకటగిరి జమీన్‌దారీవర్గం ఒకవేపు, మాజీ యం.యల్.సి. శ్రీ వెంకటస్వామిరెడ్డి వర్గం మరొకవైపు పోటీకి తలపడ్డారు. ఈ ఎన్నికలు చూసేందుకు ఆరోజు దాదాపు 10 వేల మంది ప్రజలు వెంకటగిరి చేరుకున్నారు.

ఉదయం కో-ఆప్షన్ ఎన్నికల్లో మాజీ యం. యల్. సి. శ్రీ వెంకటస్వామిరెడ్డి వర్గానికి ఐదుస్థానాలు, జమీన్‌దారు వర్గానికి ఒక స్థానం లభించాయి. దీనితో జమీందారు గ్రూపుకు 29 శ్రీ వెంకటస్వామిరెడ్డి గ్రూపుకు 37 లభించినవి. అందుచేత శ్రీ వెంకటస్వామిరెడ్డి అధ్యక్షుడుగా ఎన్నికవుతారని అందరూ భావించారు.

ప్రెసిడెంటు ఎన్నిక మధ్యాహ్నం జరిగింది. అయితే శ్రీ వెంకటస్వామిరెడ్డి గ్రూపులోని శ్రీ పెట్లూరు రాఘవరెడ్డి అకస్మాత్తుగా శ్రీ వెంకటస్వామిరెడ్డితో పోటీకి దిగారు.

పోటీలో జమీందారు గ్రూపువారు శ్రీ రాఘవరెడ్డిని బలపర్చడంతో శ్రీ రాఘవరెడ్డికి 34 ఓట్లు, శ్రీ వెంకటస్వామిరెడ్డికి 32 ఓట్లు వచ్చి, శ్రీ రాఘవరెడ్డి సమితి అధ్యక్షుడుగా ఎన్నికైనారు. వెంటనే జమీన్‌దారు శ్రీ రాఘవరెడ్డిని తమ పాలెస్‌కు తీసుకెళ్ళారు.

వెంకటగిరి జమీన్‌దారుకు శ్రీ రాఘవరెడ్డికిమధ్య జరుగుతూ వచ్చిన లాలూచీ శ్రీ వెంకటస్వామిరెడ్డి గుర్తించలేకపోవడంతో ఇది సంభవమైనది.

ఈ కుట్రలో భాగంగా వెంకటగిరి జమీన్‌దారులనుండి వెంకటస్వామిరెడ్డి గ్రూపులోని ఇరువురికి లక్షరూపాయలవరకు ముట్టినట్లు ప్రచారంలోవుంది.

కో-ఆప్షన్ సభ్యుల నామినేషన్ సందర్భంలో తన మనుష్యుల ముగ్గురిని శ్రీ రాఘవరెడ్డి సూచించగా అందుకు శ్రీ వెంకటస్వామిరెడ్డి అంగీకరించారు. కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికల్లో ఆ ముగ్గురూ నెగ్గడంతో శ్రీ రాఘవరెడ్డి జమీన్‌దారీ వర్గంతో కలిసి వచ్చిన కుట్ర ఫలితంగా జమీన్‌దారు గ్రూపుకు చెందిన 29 మంది సభ్యులుకలసి మొత్తం 34 మంది అయ్యారు. శ్రీ రాఘవరెడ్డి సమితి అధ్యక్షునిగా ఎన్నికైనారు.

ఆఖరు క్షణంలో ప్లేటు ఫిరాయించిన శ్రీ రాఘవరెడ్డిని అప్పుడు చేరిన ప్రజలు బండబూతులు తిట్టారు.

యువ భారతి కథల పోటీ ఫలితాలు

శ్రీకాకుళం, ఆగస్టు 11

'యువ భారతి' సాహిత్య, సాంస్కృతిక సంస్థ (శ్రీకాకుళం) నిర్వహించిన ఉగాది కథల పోటీలో "చీకట్లో వెంటాడిన నీడ" రచన శ్రీ కె. ఆర్. కె. మోహన్ ప్రథమ బహుమతిని, "సొసైటీ నీ పేరు రేచీకటి" రచన శ్రీ రామవరపు జగన్మోహనరావు ద్వితీయ బహుమతిని, "దొంగలు" రచన శ్రీ సుమన తృతీయ బహుమతిని పొందారు. పోటీలో ఉత్సాహంగా పాల్గొని సహకరించిన రచయితలకు, రచయిత్రులకు, బహుమతుల కథలను ఎన్నిక చేసిన న్యాయ నిర్ణేతలకు, కార్యదర్శి శ్రీ సున్నా అచ్యుతరావు కృతజ్ఞతలు తెలియ చేస్తూ, బహుమతులు పొందిన మూడు కథలతో పాటు మరికొన్ని ఉత్తమ కథలు కలిపి ఒక కథల సంపుటిగా త్వరలో ప్రచురించగలమన్నారు.

కేరళ కర్షకపార్టీ 10 సీట్లకు పోటీ

కొచ్చిన్, ఆగస్టు 11

కేరళ కర్షక పార్టీ వచ్చే నెలలో జరిగే మధ్యంతర ఎన్నికలలో 10 సీట్లకు పోటీ చేయాలని నిర్ణయించింది.

నిన్న జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకొన్నారు. మిగతా నియోజక వర్గాలలో ఇతర పార్టీల అభ్యర్థులను, ఆమోదయోగ్యమైన ఇండిపెండెంటు అభ్యర్థులను బలపరచాలనే నిర్ణయం జరిగింది.

ఈ నెల 18న జరిగే రాష్ట్ర కమిటీ సమావేశంలో పార్టీ అభ్యర్థులను నిర్ణయిస్తారు.

పశ్చిమ అగ్రరాజ్య సభకై బ్రాంట్ విజ్ఞప్తి

వాషింగ్టన్, ఆగస్టు 11

నాలుగు పశ్చిమ అగ్రరాజ్యాల సమావేశం జరగాలని, ప్రతిపాదిస్తూ పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ విల్లీ బ్రాంట్ అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్‌కు లేఖ రాశారు.

పశ్చిమ అగ్రరాజ్యాల సమావేశం జరపాలన్న బ్రాంట్ ప్రతిపాదనను బ్రిటిష ప్రధాని ఎడ్వర్డ్‌హీత్ పరిశీలిస్తున్నారనికూడా వార్తలు తెలుపుతున్నాయి.

సోవియట్‌తో పశ్చిమజర్మనీ బలప్రయోగ విసర్జన ఒప్పందం చేసుకున్న పిమ్మట ప్రాక్-పశ్చిమ దేశాల భవిష్యత్తు సంబంధాలను గురించి విల్లీ బ్రాంట్, బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులతో చర్చలు జరపదలచు కొన్నట్లు అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

పట్టణప్రాంతాల్లోని ధనికులు భూపోరాటంనుండి తప్పించుకోలేరు

శ్రీ గోరే హెచ్చరిక

పూనా, ఆగస్టు 10

పట్టణ ప్రాంతాల్లోని ధనికవర్గాలు వువ్వెత్తున వస్తున్న భూపోరాట ఉద్యమం వెల్లువనుండి తప్పించుకోలేరని పి. ఎస్. పి. అధ్యక్షుడు శ్రీ యన్. జి. గోరే నేడిక్కడ హెచ్చరించారు.

భూపోరాట ఉద్యమం కేవలం గ్రామీణ ప్రాంతాలకే పరిమితమయి ఉండబోదన్నారు.

దేశవ్యాప్త సత్యాగ్రహోద్యమాన్ని సిండికేటు, జనసంఘులు వ్యతిరేకిస్తున్నాయి. ఇవి అన్ని పార్టీలలో రాజకీయ విభజన త్వరితం కావడానికి సహాయపడుతుందన్నారు శ్రీగోరే.

ఆకర్షణీయమైన సోషలిస్టు నినాదాలు ఇచ్చినంత మాత్రాన మోసపోరావని ప్రజలు కృతనిశ్చయులైనారని ఇందిరాగాంధీ, ఆమె కాంగ్రెసు గుర్తించాయి.

సామాజిక విముక్తికై భూపోరాటం

విదేశపాలననుండి దేశవిముక్తికి క్విట్ ఇండియా ఉద్యమం సహాయపడినట్లే భూఆక్రమణ ఉద్యమం సామాజిక విముక్తికి దోహదం చేయగలదన్నారు.

1942 లో నగరం మాత్రమే జరిగిన విప్లవాన్ని, ఈ భూపోరాటం పరిపూర్ణం చేస్తుందని ఆయన అన్నారు.

ఇజ్రాయిల్ మంత్రివర్గ సుదీర్ఘ సమావేశం

జెరూసలెం, ఆగస్టు 9

ఇజ్రాయిల్ - అమెరికా సంబంధాలలో చిక్కులు ఏర్పడ్డాయని వచ్చిన వార్తలను గురించి ఇజ్రాయిల్ మంత్రివర్గం నేడు ఐదు గంటలసేపు చర్చించింది.

అమెరికాలోని ఇజ్రాయిల్ రాయబారి ఐజాక్ రాబిన్ ఈ సమావేశానికి హాజరయ్యారు. సమావేశంకొరకు అతనిని అమెరికానుండి అత్యవసరంగా పిలిపించారు.

అమెరికా శాంతి ప్రతిపాదనగురించి మాట్లాడుతూ ఐ. రా. స ప్రధాన కార్యదర్శి ఊథాంట్, ఇజ్రాయిల్ యొక్క ముఖ్య షరతును చెప్పకపోవటంపై ఇజ్రాయిల్ వైముఖ్యతను వెల్లడించింది.

కాంబోడియాలో 300 శత్రు సైనికుల హతం

విముక్తిదళాల జైత్రయాత్ర

సైగాన్, ఆగస్టు 11

కాంబోడియా విముక్తి దళాలు, యీ నెల 4 వ తేదీన జరిగిన పోరాటంలో 300 మంది కాంబోడియా సైనికులను హతంచేశాయి. వెయ్యితుపాకులను స్వాధీనం చేసుకున్నాయి.

నాంపెన్‌కు నైరుతిగా 120 కిలోమీటర్ల దూరంలో కాంపాంగ్‌స్పెయూ సమీపంలో జరిగిన పోరాటంలో విముక్తి దళాలు విజృంభించి పై విజయాలను సాధించాయని కంబోడియా జాతీయఐక్యసంఘటన ప్రతినిధి ఒకరు నిన్న యిక్కడ చెప్పారు.

కాంపాంగ్‌స్పెయూకు 65 కిలోమీటర్ల దూరంలో గల మండలాన్ని విముక్తి దళాలు విముక్తి చేశాయని, దక్షిణవియత్నాం జాతీయ విముక్తి సంఘటన రేడియో ప్రసారం చేసిన వార్తలను ఆ ప్రతినిధి వివరించారు.

నాంపెన్‌కు 124 కిలోమీటర్ల దూరంలో గల కాంపాంగ్ థామ్ సమీపంలో కంబోడియా ప్రభుత్వ సైనిక పటాలాన్ని విముక్తిదళాలు ఈ నెల 3వ తేదీన నిర్మూలించాయని చెప్పారు.

కాంపాంగ్‌థామ్ నగరం విముక్తిదళాల ఆధీనంలో వుంది.

అంగ్కొర్‌వాట్ శిథిలాల సమీపంలోని స్వీమెరీప్ పరిసరాలలో భీకరపోరాటం జరుగుతూ వుందని ఆ ప్రతినిధి వెల్లడించారు.

సియెమ్‌రీప్‌వద్ద గస్తీకాస్తున్న పదమంది శత్రుసైనికులను విముక్తి దళాలు మట్టుపెట్టాయని, ఒక యుద్ధ విమానాన్ని ధ్వంసం చేశాయని ఆ ప్రతినిధి చెప్పారు.

అరబ్ - ఇజ్రాయిల్ సమావేశ స్థలంపై భిన్నాభిప్రాయాలు

ఐ. రా. స, ఆగస్టు 11

ఐ. రా. స. ప్రతినిధి గున్నార్ జారింగ్ ఆధ్వర్యాన అరబ్ - ఇజ్రాయిల్ పరోక్ష సంప్రదింపులు బహుశా న్యూయార్కు నగరంలో జరగవచ్చునని భావింపబడుతున్నది. ప్రస్తుతం కార్యసంవిధానానికి సంబంధించి ప్రాథమిక చర్చలు జరుగుతున్నాయి.

ప్రధానమైన చర్చావిషయాలపై ఈజిప్టు, జోర్డాన్, ఇజ్రాయిల్‌దేశాలు విభిన్న వైఖరులను అవలంబిస్తున్నాయని, సంప్రదింపులు ప్రారంభమయ్యే ముందుగానే ఈ సమస్యలన్నీ పరిష్కారం కావలసి వుందనీ అభిజ్ఞవర్గాలవారు చెపుతున్నారు.

విదేశాంగమంత్రులస్థాయిలో శాంతి సంభాషణలు ప్రారంభం కావాలని ఇజ్రాయిల్ కోరుతున్నది.

విదేశాంగమంత్రుల స్థాయికంటె, ఇంకా తక్కువ స్థాయిలో న్యూయార్కులో సంభాషణలు ప్రారంభం కావాలని ఈజిప్టు కోరుతున్నదని ఇరువర్గాలవారు చెప్పారు.

జోర్డాన్ సైతం న్యూయార్కులోనే సంభాషణలు జరగగలవని భావిస్తున్నది.

రేడియో పెట్టటం చేతకాకపోతే మెడికల్ సీటు లేదు

న్యూఢిల్లీ, ఆగస్టు 10

మధ్యప్రదేశ్‌లోని ఒక గిరిజన విద్యార్థికి వైద్య కళాశాలలో సీటు యివ్వటానికి కళాశాల అధికారులు నిరాకరించారు.

ఇందుకు వారు చెప్పిన కారణ మేమిటంటే, గిరిజనవిద్యార్థికిరేడియో పెట్టటం చేతకాదట!

ఈ విషయాన్ని లోక్‌సభలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ యం. జి. యూకీ వెల్లడించారు.

హరిజన, గిరిజన విద్యార్థులకు గల విద్యావకాశాలనుగూర్చి మాట్లాడుతూ ఆయన యింకో విషయంకూడా చెప్పారు.

దాదాపు వందమంది హరిజన, గిరిజన విద్యార్థులు వైద్య కళాశాలలో చేరుటకు దరఖాస్తులు పెట్టారు. కాని వారి కెవ్వరికీ ప్రవేశం లభించలేదు.

కొయినాలో భూప్రకంపనలు

బొంబాయి, ఆగస్టు 10

నిన్న కొయినానగర్‌లో 3సార్లు స్వల్పంగా భూమి కంపించినట్లు రికార్డయింది.

ధనం, ఆస్తులకు ఎట్టినష్టం కలుగలేదు.

బంజరుపంపకంలో అధికార్ల స్వార్థం

—మార్కాపురం తాలూకాలో

(విశాలాంధ్ర విలేకరి)

మార్కాపురం, ఆగస్టు 12

ఒంగోలుజిల్లా మార్కాపురం తాలూకాలో నాగార్జునసాగర్ కుడి కాల్వ 15 వ బ్లాక్ వున్నది. ఈ కాల్వక్రిందవున్న భూములకు పట్టాలు యిచ్చుటకు వీలులేకుండా నిషేధపు ఉత్తర్వు లున్నవి. సాగుచేసుకొనే పేద రైతులు, వ్యవసాయ కార్మికులు ఏకసాల్ పట్టాలకు అర్జీలు పెట్టారు. అవి, తాలూకా ఆఫీసు చెత్తబుట్టలో పడిపోయినవో ఏమో కాని అనుమతిమాత్రం యివ్వలేదు. ఈ అదను చూసుకొని గ్రామాధికార్లు వారి చిత్త మొచ్చినట్లు వ్యవహరిస్తున్నారు.

సాగుచేసేది ఒకరైతే లెక్కలలో వేరొక పేరు వుంటుంది. అలా వ్రాసినందుకు డబ్బు గుంజుకోవడము జరుగుతున్నది. ఈ బంజర్లు ఆయకట్టు క్రిందికి వస్తున్నవని ఎక్కడెక్కడి వారో వచ్చి గ్రామాధికార్లకు లంచాలు యిచ్చుకొని తమ పేర్లను బినామీగా నమోదు చేయించుకుంటున్నారు. దరిమిలా పట్టాలు పొందవచ్చునని.

1968 లో ఏకసాల పట్టాలకొరకు అర్జీలు తహసిల్దారుకు యిచ్చి స్థానిక ఎం. యల్. ఎ రైతు సంఘ వ్యవసాయ కార్మిక ప్రతినిధులు వెంటనే అనుమతి మంజూరు చేయమని కోరితే అట్లా అనుమతి యిచ్చుటకు కూడ ఉత్తర్వులేదని చెప్పారు.

కాని అదే తహశీల్‌దారు అదే సంవత్సరం నవంబరు నెలలో కంకణాలపల్లి రెవిన్యూ యిలాకాలో గ్రామాధికార్లతో కుమ్మక్కై ఇతర జిల్లాల వారికి ఇతర గ్రామాలవారికి 88 మందికి పట్టాలు యిచ్చినట్లు యిప్పుడు స్పష్టమైంది. అప్పుడే నూతనప్రాయం తెలిసిన తహశీల్‌దారుకు అడిగితే అలా పట్టాలు యిచ్చుట జరుగలేదు మీకు సమాచారం చెప్పవలసిన అవసరం లేదని బుకాయించారు.

న్యాయకులైన పేదలకు అనుమతి యిచ్చుటకు వీలులేకుండా నిషేధ మున్నదని చెప్పిన కాలంలో పట్టాలు యిచ్చుటకు నిషేధం లేదా? లంచాలు యిచ్చుకొనగలిగిన వారికి గవర్నమెంటు వారువిధించిన నిషేధపు ఉత్తర్వులు అడ్డురావా?

ఈ నిషేధపు ఉత్తర్వుల మాటున తరతరాలుగా అక్కడవున్న పేద రైతులు, వ్యవసాయ కార్మికులకు నెంబరు భూమిసాగా దక్కకుండా పోయే ప్రమాదం ఏర్పడింది. సాగుదారులైనవారికి ప్రథమ ప్రాధాన్యత యివ్వవలసి వున్నది. ఈ బంజర్లు మాకు అన్యప్రాంతాలనుండి కొందరిని తెచ్చి కాలనీలు కట్టిస్తామని చెప్పే సర్పంచులు కొందరు బ్రోకర్లు తయారైనారు.

పై 88 పట్టాల కుంభకోణమును విచారించి దానికి బాధ్యులైన అధికార్లను శిక్షించాలని, వెంటనే యీ నిషేధపు ఉత్తర్వులు తొలగించి స్థానికులకు మొదటి ప్రాధాన్యత యిచ్చి పేదలైన చిన్న రైతులకు, వ్యవసాయ కార్మికులకు పుచితంగా పట్టాలు వెంటనే యివ్వాలని తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఆర్. చెంచయ్య ఒక ప్రకటనలో కోరారు.

షెడ్యూల్డు జాతుల అభివృద్ధికి మరింత డబ్బు కేటాయింపు

—లోక్‌సభలో పలువురి డిమాండ్

న్యూఢిల్లీ, ఆగస్టు 10

షెడ్యూలుకులాలు, షెడ్యూలు జాతులకు దేశాభివృద్ధి ప్రయోజనాలు ఎక్కువభాగాన్ని కేటాయించాలని లోక్‌సభలో పెక్కుమంది సభ్యులు నేడు డిమాండ్ చేశారు.

షెడ్యూలు కులాల, జాతుల సమస్యలపై సభలో నేడు ఐదుగంటల చర్చ ప్రారంభమయింది.

షెడ్యూలు కులాల, జాతుల అభివృద్ధి కొరకు కాలపరిమితిగల కార్యక్రమాలను ప్రభుత్వం ఏర్పరచాలని సభ్యులు డిమాండ్ చేశారు.

శ్రీ సూరజ్‌భాన్ (హర్యానా) చర్చను ప్రారంభించారు. దేశంలో హరిజనులపై జరుగుతున్న దౌర్జన్యాలను ఆయన తీవ్రంగా విమర్శించారు. వెనుకబడిన వర్గాలపై జరుగుతున్న అత్యాచారాలు చెదురుమదురుగా జరగటం లేదని, ఇటీవల ఎక్కువయ్యాయని ఆయన అన్నారు.

హరిజనులకు, షెడ్యూల్డు జాతులకు వారి జనాభా ప్రాతిపదికపై ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు.

వీరికోసం ఒక ప్రత్యేక ఆర్థిక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

ఆర్థిక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్న శ్రీ సూరజ్ డిమాండ్‌ను శ్రీ రామసుభాగ్ సింగ్ బలపరిచారు.

గిరిజనుల సంక్షేమానికై కేటాయించబడిన ధనాన్ని యితర వర్గాలకు చెందినవారు ఉపయోగించుకుంటున్నారని శ్రీ యం. జి. యూకే (కాంగ్రెసు) విమర్శించారు.

రాష్ట్రాలలో గిరిజనుల దుర్భర పరిస్థితులను గూర్చి కొంతమంది గవర్నర్లు రాష్ట్రపతికి నివేదికలుకూడ పంపటంలేదని ఆయన అన్నారు.

చర్చ యింకా ముగియలేదు.

రైల్వే ఉద్యోగులకు తాత్కాలిక సహాయం

తక్షణమే యివ్వాలని డిమాండ్

న్యూఢిల్లీ, ఆగస్టు 10

రైల్వే ఉద్యోగులకు నెలకు రు. 70 చొప్పున తాత్కాలిక సహాయం యివ్వాలనీ, ఇది 1969 ఏప్రిలునుండి అమలు చేయాలని అఖిలభారత రైల్వే పనివారల ఫెడరేషన ప్రతినిధివర్గం నేడిక్కడ డిమాండ్ చేసింది.

ఈ ప్రతినిధివర్గం ప్రధాన కార్యదర్శి శ్రీ పియస్‌గుప్తా నాయకత్వాన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకుని తక్షణమే తాత్కాలిక సహాయం యివ్వాలని డిమాండ్ చేసింది.

15 వ, కార్మిక మహాసభ సిఫార్సు ప్రాతిపదికగా కనీసవేతనం యివ్వాలని డిమాండ్ చేస్తూ, వారొక మెమోరాండం సమర్పించారు. గరిష్ట వేతన ప్రమాణం, కనీసవేతనంపై పదింతల కంటే ఎక్కువ ఉండరాదని మెమోరాండం నొక్కి చెప్పింది. వేతన స్కేళ్ళ సంఖ్య 15 కంటే ఎక్కువ ఉండరాదనీ, మూడవ వేతన సంఘంలో రైల్వే ఉద్యోగుల ఫెడరేషన్‌కు ప్రాతినిధ్యం కావాలనీ మెమోరాండం డిమాండ్ చేసింది.

పాక్ ఎన్నికల తేదీల ప్రకటన వాయిదా

న్యూఢిల్లీ, ఆగస్టు 10

ఈరోజు ప్రకటించ వలసిన పాకిస్తాన్ సార్వత్రిక ఎన్నికల తేదీలను ప్రకటించకుండా నిరవధికంగా వాయిదా వేశారు.

పాకిస్తాన్ ఎన్నికల కమిషనర్ అబ్దుస్ సత్తార్, రావల్పిండి నుండి ఢాకా వెళ్ళినందున ఈ వాయిదా వేయడం జరిగిందని పాకిస్తాన్ రేడియో తెలియచేసింది.

ఎలెక్షను కమీషనర్ ఢాకానుండి ఆగస్టు 12 న రావల్పిండికి తిరిగి వస్తారు.

ఆగ్నేయ రైల్వేలో పాక్షికంగా సమ్మె విరమణ

కలకత్తా, ఆగస్టు 10

నేటిమధ్యాహ్నం ఆగ్నేయ రైల్వేకు ఒక సెక్షనులోని ఉద్యోగులు సమ్మెవిరమించారు. రైల్వే అధికార్లు-ఆగ్నేయ రైల్వే పనివారల యూనియన్‌ల మధ్య ఒప్పందం కుదిరిన దృష్ట్యా సమ్మె విరమణ జరిగింది.

ఇక్కడి ఆగ్నేయ రైల్వే కేంద్ర కార్యాలయంలో పార్లమెంటు సభ్యులు, రైల్వే యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఇంద్రజిత్‌గుప్తా, జనరల్ మేనేజర్ శ్రీ యస్. యస్. ముఖర్జీల మధ్య ఈ ఒప్పందం జరిగిందని తెలుస్తూంది.

సోవియట్ చే కాస్మస్ - 356 ప్రయోగం

మాస్కో, ఆగస్టు 11

సోవియట్‌యూనియన్ నేడు కాస్మస్ - 356 మానవరహిత ఉపగ్రహాన్ని ప్రయోగించిందని "టాస్" ప్రకటించింది.

పిడుగుపాటువల్ల ఇద్దరు మృతి

బీహార్‌షరీఫ్, ఆగస్టు

రాజగిర్ బ్లాకులోని నవాబ్‌పూర్ గ్రామంలో నిన్న పిడుగుపడి ఇద్దరు వ్యక్తులు మరణించారు.

పిడుగుపడిన సమయంలో వారిద్దరూ పొలంలో పనిచేస్తూ వున్నారని పోలీసులు తెలియ చేశారు.

రేడియో

శుక్రవారం ఆగస్టు 14
శక 1892 ☆ శ్రావణ 23

విజయవాడ

357.1 మీ (840 కిలోసైక్లు)

ఉదయం: 6.00 వందేమాతరం, శుభోదయం, ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని. దేవీ స్తుతి, నాత్-ఇ-నబీ; 6.40 ఆం. వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 పొలం పనులు; 7.00 తె. వా; 7.15 గాంధీ మార్గము; 7.40 చిత్రతరంగిణి; 8.00 హిం. వా; 8.15 ఆం. వా; 8.30 యువ భారతి; 9.00 హై. రిలే; 9.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నతర ప్రాథమిక పాఠశాలలకు; 12.05 చిత్ర తరంగిణి; 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 తరుణీ మండలి-స్త్రీల కార్యక్రమం; 1.30 ఆం. వా; 1.40 పసిడి పంటలు; 1.50 తె. వా; 2.00 వాతావరణసూచన; 2.01 విరామ సంగీతం; 2.10 ఉన్నతపాఠశాలలకు; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం; 5.30 ఎన్. సి. వి. జగన్నాథాచార్యులు - గాత్రం; 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 ఆం. వా; 6.05 ప్రాం. వా; 6.15 లలిత సంగీతం; 6.25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం; 6.30 చిత్రతరంగిణి; 7.00 తె. వా; 7.15 పంట సీమలు; 7.45 మన భారతి; 8.15 మన ప్రకృతి సంపద- [illegible]; 8.30 వాద్య బృందం; 8.45 హిం. వా; 9.00 ఆం. వా; 9.15 హై రిలే; 9.30 పద్మా వరదన్ - వీణ; 10.30 ఆం. వా; 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సైక్లు)

ఉదయం: 6.25 వందేమాతరం: 6.30 భక్తిరంజని; 7.00 తె. వా; 7.15 గాంధీ మార్గము; 7.40 స్వరవల్లరి; 7.45 స్తుతిమాల; 7.55 సూక్తిముక్తావళి; 8.00 హిం. వా; 8.15 ఆం. వా; 8.30 వి. రిలే; 9.01 మీనాక్షీ రామనాథన్; 9.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నతర ప్రాథమిక పాఠశాలలకు; 12.05 ప్రసారసమాప్తి.

12.20 హిందీ పాఠము; 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 తరుణీమండలి స్త్రీల కార్యక్రమం; 1.30 ఆం. వా; 1.40 చిత్రసీమ; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన, లలిత సంగీతం; 2.10 ఉన్నత పాఠశాలలకు; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 ప్రసార విశేషాలు; 6.00 ఆం. వా; 6.05 ప్రాంతీయ వార్తలు; 6.15 ఉ. వా: (హైదరాబాద్ - కడపలు మాత్రమే); 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం; 6.30 గ్రామస్థుల రేడియోగోష్టి; 7.00 తె. వా: 7.10 కొత్తకలం వచ్చింది - కథానిక; 7.30 చిత్రసీమ; 7.45 యువభారతి; 8.15 ఆంగ్లమున; 8.45 లలిత సంగీతం; 8.45 హిం. వా. (కడప - విశాఖపట్టణాలు మాత్రం); 9.00 ఆం. వా; 9.15 సమైక్య భారతి; 9.30 వి. రిలే; 10.30 ఆం. వా; 10.35 జన గణ మన వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సైక్లు)
రా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు
శనివారములు మాత్రము
రా॥ 5.55 నుండి రా॥ 11.05 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సైక్లు)
రా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు.

హైదరాబాద్ (బి)

217.4 మీ. (1380 కిలో సైక్లు)

ఉదయం: 6.30 వందేమాతరం; 6.40 ఆం. వా; 6.45 సుగం సంగీత్; 7.00 మారిస్ రాజార్కర్ - ఖయాల్; 7.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 2.00 వాద్య సంగీత్; 2.10 ఉ. వా; 2.20 నిలయ విద్వాంసులు; 2.30 మారిస్ రాజార్కర్ - ఖయాల్; 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 8.00 మరాఠీ కార్యక్రమం; 8.15 ఆంగ్లమున; 8.30 సుగం సంగీత్; 8.45 హిం. వా; 9.00 చిత్రపట్ సే; 9.15 ఉ. వా; 9.30 ఉర్దూలో కార్యక్రమము; 10.00 కాశ్మీరు సంగీత్; 10.30 జన గణ మన, ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సైక్లు)

ఉదయం: 6.55 వందేమాతరం, మంగళధ్వని; 7.00 తె. వా; 7.15 అంజలిగీతం; 7.30 ఇశై గోవై; 8.00 హిం. వా. 8.15 ఆం. వా; 8.30 ప్రసార సమాప్తి.

211.3 (1420 కిలో సైక్లు)

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్య సంగీతం; 1.30 ఆం. వా; 1.40 వాద్యగోష్టి; 1.50 తె. వా; 2.00 వాద్యసంగీతం: 2.10 మాధ్యమిక పాఠశాలలకు (తమిళం); 2.30 పాఠశాలలకు-కవుల కావ్యాలు, భారతీ దాసన్-ప్రసంగం; 2.50 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలో సైక్లు)

సాయంత్రం: 5.30 పాశ్చాత్య సంగీతం; 6.00 ఆం. వా; 6.05 కార్యక్రమవివరణ; 6.15 వాద్య సంగీతం; 6.30 పద్యపఠనం; 7.00 తె. వా; 7.15 చిత్ర గానం; 7.45 మీనా కృష్ణమూర్తి-గాత్రం; 8.15 అంజలి; 8.30 విరామ సంగీతము; 8.35 ఈ రోజు పార్లమెంటులో; 8.45 హిం. వా; 9.00 ఆం. వా; 9.15 స్పాట్‌లైట్; 9.30 పాశ్చాత్య సంగీతం; 10.30 ఆం. వా: 10.35 వాతావరణసూచన - జన గణ మన - సమాప్తి.

మొదటినుండి ఎరువులు వాడటానికి యిష్టపడని చలమయ్య, ఒకసారి గ్రోమోర్ వాడి అదనపు రొఖ్ఖం సంపాదించి, ప్రతి పైరుకు గ్రోమోర్ వాడటం మొదలు పెట్టాడు.

ఎందుకో తెలుసా?

పోటీగా పైర్లు పండించడం వలన భూమిలో తరిగే పోషక పదార్థాలు తిరిగి భర్తీ చేయకపోతే దిగుబడి తగ్గుతుంది. గ్రోమోర్ ఎరువులు, అమోనియా రూపంలో అందే నత్రజని, అంతా నీటిలో కరిగే భాస్వరామ్లం, సమానంగా ఎక్కువగా కలిగి వుంటంచేత పైరకు పూర్తి పోషణనిస్తాయి. గ్రోమోర్ ఎరువులు వరి, చెఱకు, జొన్న, మిరప—అన్ని పైర్లకు తప్పక వాడి ఎక్కువ పండించండి.



గ్రోమోర్ ఎరువులు గుప్ప గుళ్లగా వుంటం వల్ల, చల్లడానికి, మొక్క-మొక్కకు వేయడానికి, గొర్రుతో వేయడానికి వీలుగా వుంటాయి. గ్రోమోర్ 22-22-11 లోని పొటాషు కూడా నీటిలో పూర్తిగా కరుగుతుంది.

గ్రోమోర్ ఎరువులకయ్యే ప్రతి రూపాయి ఖర్చుకూ కనీసం మూడు రెట్లు లాభం వస్తుంది.

ఇకనుండి ఎరువు అని అడక్కండి, గ్రోమోర్ అనే అడగండి.

గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 28-28-0
గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 20-20-0
గ్రోమోర్ యన్.పి.కె. 22-22-11
గ్రోమోర్ యూరియా 46-0-0

coromandel gromor కోరమాండల్ ఫెర్టిలైజర్స్

చేనుకు చేవ, రైతుకు రొఖ్ఖం చేకూర్చుటలో పెట్టింది పేరు—

గ్రోమోర్

గ్రోమోర్ ఎరువుల వ్యాపార వివరములకు సంప్రదించండి:
ప్రధాన పంపిణీదారులు ఇ.ఐ.డి. ప్యారీ లిమిటెడ్, 66 రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్

4IYARS-CB-36 Tel

విశాలాంధ్ర

1970 ఆగస్టు 13 గురువారం

ఏది ప్రజాతంత్రం

భూపోరాట ఉద్యమం చట్ట వ్యతిరేకమూ, ప్రజాతంత్ర విరుద్ధమూ అని ప్రధాని ఇందిరాగాంధి చేసిన వ్యాఖ్య, నిరంకుశ పరిపాలకులు అనవలసిన మాట.

చేసిన వాగ్దానాలను ఇరవయ్యేండ్లపాటు అమలుజరపకుండా వాయిదా వేయటం ప్రజాతంత్రమా ?

గత ఇరవయ్యేండ్లలో కాంగ్రెసుపార్టీ, భూసమస్యపరిష్కారానికంటూ ఎన్ని తీర్మానాలు చేయలేదు ? ఎన్ని ఉపసంఘాలు వేయలెదు ?

ఒక్క పిసరు ఫలితమైన దక్కిందా ?

కాంగ్రెసు ప్రభుత్వాలు చేసిన బూటకపు భూ సంస్కరణల చట్టాలతో ప్రజానీకం విసిగివేసారి పోయారు.

ఇందుకు తోడు బిర్లాల వంటి గుత్త వర్గాలు, గ్రామసీమల కెగబడి వేలాది ఎకరాలను స్వాధీనం చేసుకున్నారు.

అట్టి స్వార్థ వర్గాలకు రాష్ట్ర కాంగ్రెసు ప్రభుత్వాలే ప్రత్యక్ష ప్రోత్సాహమిచ్చిన విషయం ప్రధాని కాదనగలరా ?

ఇదంతా చట్టానికి అనుకూలమని ప్రధాని అనగలరా ?

అప్పుడు మౌనం వహించినవారికి ఇప్పుడు పేదప్రజలు భూములను తిరిగి ఆక్రమించుకునే సందర్భంలో చట్టవ్యతిరేకమనే హక్కు ఎక్కడిది ?

చాపకింద నీరులాగా భూస్వామ్య స్వార్థపర శక్తులు, ఈ కుట్రలన్నీ చేస్తున్నాయి. విసిగివేసారిన రైతాంగం ఈ అన్యాయాలను తొలగించటానికే ప్రత్యక్ష చర్యకు పూనుకున్నది.

కనుక ఈ ఉద్యమం చట్ట వ్యతిరేకమూ కాదు. ప్రజాతంత్ర విరుద్ధమూ కాదు. అసలు ఇలాంటి ప్రజాఉద్యమాల ద్వారానే ప్రజాతంత్ర సంస్కరణలు అమలు జరుగుతాయనేది గత ఇరవయ్యేండ్ల అనుభవం తెలియజేస్తున్నది.

వేలాది ఎకరాలను కొందరు భూస్వాములు స్వాయత్తం చేసుకుని సంవత్సరాల తరబడి అనుభవించటమా? ఆ ప్రక్కనే తరతరాలుగా సెంటు భూమి కూడా లేని నిరుపేదలు అర్ధాకలితో చిక్కి, శల్యమై కృశించటమా ?

ఈ అన్యాయాన్ని సహించలేక ప్రజలు భూ పోరాటం ప్రారంభిస్తే, ప్రజాతంత్రవిరుద్ధమంటూ ప్రధాని ఆక్షేపించటమా?

తాను నిరంకుశ పరిపాలకుల మాటలు పలుకుతున్నానని, అలా పలకటం శ్రేయస్కరం కాదని ప్రధాని ఇప్పటికైనా గుర్తించటం అవసరం.

ప్రధాని ఈ మాటలతో ఉత్తేజితులైన పత్రికాధిపతులు లేకపోలేదు. ఈ ఉద్యమంపట్ల కఠినంగా వ్యవహరించ వలసిందని సలహాయిచ్చే ప్రబుద్ధులు లేకపోలేదు. సంపాదకీయాల మీద సంపాదకీయాలు వ్రాస్తున్నారు. కాస్తో కూస్తో మంచిపనికి పూనుకున్నపుడల్లా ప్రధానిని కసితీరా దూషించిన ప్రబుద్ధులే భూ పోరాటాన్ని ఆమె విమర్శించేటప్పటికి ఆకాశాని కెత్తుతున్నారు. ఈ పోరాటాన్ని సమర్థిస్తున్న కాంగ్రెసు నాయకులపై ధ్వజమెత్తారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి మీద తమకున్న వ్యక్తిగత కక్షనంతా వెళ్ళగక్కి, ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని ఆకాశానికెత్తి, రోజుకొక వ్యంగ్యచిత్రాన్ని, బ్రహ్మంగారి సుద్దుల్ని ప్రచురించిన పెద్దలే భూ పోరాట సమస్య వచ్చేసరికి తమ వర్గనైజంతో బయట బడ్డారు. తమిళ ముఖ్యమంత్రి అడుగుజాడల్లో నడవమనీ, దృఢంగా ఎదుర్కోమనీ మనరాష్ట్ర ముఖ్యమంత్రికి సలహా మొదలుపెట్టారు. తమపై కాస్తంత చెయిచేసుకుంటే కాకిగోలచేసి ఈ నాటికీ ఆ కక్షతో యుక్తాయుక్త విచక్షణ గూడా మరచి, అయినదానికీ కానిదానికీ వ్యక్తి దూషణలకు గూడా దిగిన మహాపండిత వర్యులు ఈనాడు ఈ స్థితికి దిగజారటంలో తమ స్వార్థం తాము కొలువున్న యజమానుల స్వార్థం మినహా మరేముంది!

భూమి పంచవలసిందేనట! అయితే అందుకు ఉద్యమం అవసరం లేదట. ముఖ్యమంత్రిగారి మంచితనానికే వదలాలట ! హతవిధీ! వర్గనైజం ఎంతకు దిగజార్చింది !

ఒక వైపు పాలక వర్గాలు, భూస్వామ్య శక్తులు ఈవిధంగా ఒక్కుమ్మడిగా విరుచుకు పడుతుంటే మరొకవైపు మార్క్సిస్టు పార్టీ నాయక శిఖామణులు సన్నాయి నొక్కులు సాగించారు.

ఈ రాజ్యాంగ పరిధిలో చట్టాలవల్ల భూ సమస్య తేలదట! అందుకు ఒక వైపున ఉద్యమం అవసరమంటూనే తమ కళ్ళ ముందు జరిగే ఈ పోరాటాన్ని స్టంటుగా చెప్పటం చూస్తే వారి చిత్త చాపల్యం మినహా మరేమీ గోచరించటం లేదు. ఇప్పటికైనా దేశ వ్యాపితంగా జరిగే ఈ ఉద్యమానికి తమరుగూడా చేయూతనిచ్చి విజయవంతం కావటానికి తోడ్పడితే ధన్యత చెందుతారు. లేకుంటే వారిపతనాన్ని ఆపగలగటం ఎవరిశక్యమూ గాదు. అభివృద్ధి నిరోధక వర్గాలకు కావలసింది చేసిపెట్టినవారు అవుతారు. చరిత్ర మన్నించదు.

ఈ ఉద్యమం ఒక్కొక్క రాజకీయ పార్టీ జాతకాలను నిర్ణయించే ఉద్యమం. కులగోత్రాలనూ, పుట్టు పూర్వోత్తరాలనూ బయటబెట్టే ఉద్యమం.

ప్రజాతంత్రం పక్షమా ? భూస్వామ్య వ్యవస్థ పక్షమా ?

అభ్యుదయం వైపునా ? అభివృద్ధి నిరోధకం వైపునా? ఎవరికివారు తేల్చుకోవలసినసమయం. లేదా కష్టజీవులైన రైతాంగమే తేలుస్తుంది.

ప్రభుత్వ బెదిరింపులూ, భూస్వామ్య వర్గాల ప్రచార సాధనాల అదిరింపులూ మార్క్సిస్టు మిత్రుల కూని రాగాలూ ఉద్యమాన్ని ఆపలేవు సుమా ?

దక్షిణ బీహార్‌లో తీవ్రమైన కరువు

50 లక్షలమంది ప్రజల ఇక్కట్లు

పాట్నా, ఆగస్టు 11

దక్షిణ బీహార్‌లో 9 సబ్‌డివిజన్లలో 50 లక్షలమంది ప్రజలు కరువుబాధకు గురయ్యారని రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ చంద్రశేఖర్‌సింగ్ నేడు పత్రికల వారికి చెప్పారు.

వచ్చే 10 రోజులలో ఈ ప్రాంతాలలో గాని వర్షం పడకపోతే చాలా తీవ్రపరిస్థితి ఏర్పడగలదని ఆయన భయాన్ని వెలిబుచ్చారు. కరువు బాధిత ప్రాంతాలలో కృత్రిమంగా వర్షాలు కురిపించేందుకు ప్రయోగాలు జరిపే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన తెలిపారు.

కరువువల్ల వివిధ జిల్లాలలో 80 శాతం పంట దెబ్బతిన్నదని చెప్పారు.

పాట్నా జిల్లాలో ఒక సబ్ డివిజన్‌లోను గయ జిల్లాలో మూడు సబ్ డివిజన్లలోను, పాలమూ, మాంఘీర్ జిల్లాలలోను కరువు ఉందని మంత్రి చెప్పారు. కొన్ని జిల్లాలలో రెండు ప్రత్యేకమైనర్ ఇరిగేషన్ పథకాలను ప్రభుత్వం మంజూరు చేసిందని వీటికి 5 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని తెలిపారు.

సంత్ ఫతేసింగ్ ప్రకటనపై దీక్షిత్ విమర్శ

లూధియానా, ఆగస్టు 9

మతము, రాజకీయాలు విడదీయరానివన్న సంత్ ఫతేసింగ్ ప్రకటన దృష్ట్యా పంజాబ్‌లో కాంగ్రెస్, అకాలీదళ్ మధ్య సంబంధాలు మెరుగుపడవని కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నేడిక్కడ చెప్పారు.

శ్రీ దీక్షిత్ పత్రికలవారితో మాట్లాడుతూ మతము, రాజకీయము ఒకదానితో నొకటి కలవకూడదన్న సూత్రానికి తాము కట్టుబడి వున్నామని చెప్పారు.

పంజాబ్‌లో కాంగ్రెసు, అకాలీదళ్ మిశ్రమ ప్రభుత్వం ఏర్పడుతుందా? అన్న ప్రశ్నకు జవాబిస్తూ దాని విషయం నేను ఏమీ చెప్పజాలనన్నారు.

పంజాబ్‌లో కాంగ్రెస్, అకాలీదళ్ మధ్య ఎటువంటి ఒప్పందం జరగలేదని ఆయన చెప్పారు. కాంగ్రెసు, అకాలీదళ్ సమావేశానికి తమ పార్టీ చొరవ తీసుకోదని ఆయన తెలియచేశారు.

మరో ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ దీక్షిత్, ప్రాథమిక సూత్రాలకు భంగం లేకుండా ఉభయ కాంగ్రెసుల మధ్య ఐక్యత సాధించవచ్చునని అన్నారు.

పి. యస్. పి. యస్. యస్. పి. చర్చలు కొనసాగింపు

జబల్‌పూర్, ఆగస్టు 10

మౌలికమైన విభేదం పరిష్కరించవలసి వున్నప్పటికీ, పి.యస్.పి.-యస్.యస్.పి ల విలీనం సమస్యపై చర్చలు కొనసాగించు చున్నవి.

పి. యస్. పి. సహాయ కార్యదర్శి శ్రీ రాజ్‌గులాటి, హింద్ మజ్దూర్ సభ కార్యదర్శి శ్రీ వి. బి. కులకర్ణి ఈ విషయం నేడొక సంయుక్త ప్రకటనలో తెలియచేశారు.

విలీనమైనపార్టీ ఒక స్వతంత్ర రాజకీయ పార్టీగా వ్యవహరించాలి. అయితే వివిధ ప్రాంతాలలో ప్రాంతీయ అవసరాలనుగూర్చి ఒప్పందం కుదుర్చుకొనుటకై రెండుపార్టీలు అంగీకరించాయని వారు తెలియచేశారు.

మాజీ రాజులతో ప్రధాని చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 10

రాజభరణాలు, మాజీ రాజుల ప్రత్యేక సదుపాయాల రద్దు విషయమై ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడు బరోడా మహారాజుతో చర్చించారు.

మైసూర్, ధ్రాంగధర మహారాజులతో కూడా ప్రధాని చర్చలు జరిపారు.

రాజభరణాలను రద్దుచేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని అమలుపరచటంలో మాజీరాజుల సహకారాన్నికూడా పొందుటకు ప్రధాని ఈ చర్చలు జరిపారు.

నెల్లూరు జిల్లా ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ సమావేశం

నెల్లూరు, ఆగస్టు 10

నెల్లూరు జిల్లా ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన కౌన్సిలర్ల, మరియు ముఖ్యుల సమావేశం కావలిలో ఆగస్టు 2 వ తేదీన జరిగింది, శ్రీ ఆర్. సుందరరావు అధ్యక్షత వహించారు.

జిల్లా ఫెడరేషన్ అధ్యక్షులుగా శ్రీ ఆర్. సుందరరావు, కార్యదర్శిగా శ్రీ ఎం. రాధాకృష్ణయ్య ఏకగ్రీవంగా ఈ సమావేశం ఎన్నుకొన్నది. కార్యవర్గ సభ్యులుగా ఐదుగురు ఎన్నికైనారు.

వివిధ సమితుల్లో ఫెడరేషన్ సభ్యత్వం, ఉపాధ్యాయ వాణి చందాలు చేర్పించుటకు కార్యక్రమం తీసుకోబడింది.

రుద్రంపూర్ కమ్యూనిస్టుశాఖ సమావేశం

కొత్తగూడెం, ఆగస్టు 10

కొత్తగూడెం పట్టణ కమ్యూనిస్టు సమితి రుద్రంపూర్‌శాఖ జనరల్‌బాడీ సమావేశం ఆగస్టు 2 వ తేదీన శ్రీ బి. నెల్సన్ అధ్యక్షతన జరిగింది. వంద మంది సభ్యులు హాజరైనారు. జిల్లా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ యం. కొమరయ్య, పట్టణ కమ్యూనిస్టు సమితి ఆర్గనైజర్ శ్రీ తోట కృష్ణమూర్తి హాజరైనారు. శ్రీ కొమరయ్య దేశ రాజకీయ పరిస్థితులను వివరించారు.

శాఖా కార్యదర్శి శ్రీ గుండా అంకూస్ మాట్లాడుతూ రుద్రంపూర్‌లో నడుపబడుతున్న అప్పర్ ప్రైమరీ పాఠశాలను హైస్కూలుగా మార్చాలని కోరారు. రుద్రంపూర్‌లో వెంటనే ఆసుపత్రిని తిరిగి పునరుద్ధరించాలని ఆయన కోరారు.

రామావరం యువజన సంఘ సమావేశం

కొత్తగూడెం పట్టణ యువజన సంఘం రామావరం,శాఖా మహాసభ యిటీవల శ్రీ మల్లేసు అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి శ్రీ మల్లేసు కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. నివేదిక ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

రాష్ట్ర యువజన సమాఖ్య పిలుపు ననుసరించి భూ పోరాటంలో యువజనులు, విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ మల్లేసు కార్యదర్శిగా, శ్రీ బి. రాయలింగు సహాయ కార్యదర్శిగా, శ్రీ టి. దుర్గయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీగా యింకా ఎనిమిది మంది సభ్యులతో కార్యవర్గం ఎన్నికైనది.

శిస్తులు, అప్పులు వసూలు ఆపాలి

రామన్నపేట తాలూకా కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

రామన్నపేట, ఆగస్టు 11

నిర్బంధ శిస్తువసూళ్ళు ఆపాలని, తక్కావీ బకాయీల వసూళ్ళను వాయిదా వేయాలని రామన్నపేట తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరింది

నల్లగొండజిల్లా రామన్నపేట తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం పుల్లాయగూడెంలో ఇటీవల జరిగింది,

నాలుగు సంవత్సరాలుగా వర్షాభావానికి గురైన యీ తాలూకాలో నిర్బంధ శిస్తు వసూళ్లు ఆపాలని, తక్కావీ అప్పుల వసూలు వాయిదా వేయాలని ఆ తీర్మానం కోరింది.

భూ ఆక్రమణ పోరాటాన్ని జయప్రదం చేయుటకు అన్ని ప్రజాతంత్ర పార్టీలు, వర్గాలు, వ్యక్తులు ముందుకు రావల్సిందిగా మరో తీర్మానంలో కోరారు.

పల్లా పర్వతరెడ్డికి గ్రామ గ్రామాన సన్మాన సభలు

దేవరకొండ, ఆగస్టు 11

నల్లగొండజిల్లా దేవరకొండ పంచాయతీ సమితికి అధ్యక్షులుగా ఎన్నికైన కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ పల్లా పర్వతరెడ్డికి గ్రామగ్రామాన సన్మాన సభలు, ఊరేగింపులు జరుపుతున్నారు.

పర్మిటపల్లి, ఖానాపురం, కందుకూరు, గుడిపల్లి, అంచనానిగూడెం, తిర్దేవరపల్లి, గ్రామాలలో పెద్దయెత్తున ఊరేగింపులు జరిపి, ఘనంగా సన్మానం చేశారు. కందుకూరు కమ్యూనిస్టుశాఖ పక్షాన రు. 100 బహూకరించారు.

దేవరకొండ ఆర్. టి. సి. కార్మికులు ఆగస్టు 2 వ తేదీ సన్మానసభ జరిపి వారిని పూలతో ముంచెత్తారు. ఈ సభలో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బి. రామశర్మ, శ్రీ అబ్దుల్ ఖాదర్ తదితరులు ప్రసంగించారు.

తనను సన్మానించినందుకు శ్రీ పర్వతరెడ్డి అభినందనలు తెలుపుతూ నిష్పక్షపాతంగా సమితి పాలనకొనసాగింపగలనని, పేదప్రజలకు వీలైనంత వరకు సాయపడగలనని చెప్పారు.

శ్రీ గోపాలన్ పిటిషన్ విచారణ వాయిదా

న్యూఢిల్లీ, ఆగస్టు 10

కేరళ ఎన్నికల ఫలితాలను సవాలు చేస్తూ మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ దాఖలుచేసిన పిటీషన్ విచారణను ఢిల్లీ హైకోర్టు నేడు ఆగస్టు 17 కు వాయిదా వేసింది.

ఎన్నికల కమిషన్ తరఫున కోర్టుకు వచ్చిన అటార్నీ జనరల్ శ్రీ నిరేన్ డే ఒక అఫిడవిట్టు దాఖలు చేశారు. శ్రీ గోపాలన్ పిటీషన్‌లో ఎన్నికల కమిషనర్ శ్రీ సేన్‌వర్మపై కొన్ని వ్యక్తిగత ఆరోపణలను అఫిడవిట్టులో ఆయన తిరస్కరించారు.

పెన్షన్‌దారుల సమస్య

3 వ వేతనసంఘం పరిశీలన

న్యూఢిల్లీ, ఆగస్టు 10

మూడవ వేతన సంఘం పెన్షన్‌దారుల గురించి కూడా ఆలోచిస్తుందనే ఆశాభావాన్ని లోక్‌సభలో రెవిన్యూశాఖ స్టేట్‌మంత్రి నేడు వ్యక్తంచేశారు.

అధిక ధరలవల్ల మామూలు ప్రజానీకం లాగానే, పెన్షనుదారులుకూడా బాధపడుతున్నారని శ్రీ భారత్‌సింగ్ చౌహాను అడిగిన ప్రశ్నకు జవాబు చెపుతూ శ్రీ శుక్లా అన్నారు. చిన్న పెన్షనుదారులకు పెన్షను తాత్కాలికంగా పెంచటం జరిగిందనికూడా చెప్పారు.

మూడవ వేతనసంఘం పరిశీలనాంశంలో పెన్షనుదారుల విషయంగూడా చేర్చమని శ్రీయుతులు యస. యమ్. బెనర్జీ, యమ్. యస్. నోంది, యస్. కుందు డిమాండ్ చేశారు.

వేతనసంఘం ఎటువంటి సూచనలు యిచ్చినప్పటికీ, అవి గౌరవింపబడతాయి. పెన్షనుదారుల విషయం రెండవ వేతన సంఘం చర్చించింది,

మూడవ వేతనసంఘం పెన్షనుదారుల విషయం చూస్తుందో లేదో నాకు తెలియదు అని శ్రీ శుక్లా చెప్పారు.

ఆరోపణలున్న కంపెనీల విస్తృతికి లైసెన్సు నిలుపుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 10

కొన్ని కంపెనీలపై వచ్చిన ఆరోపణలకు ప్రాథమిక సాక్ష్యాధారాలు వున్నట్లు రుజువైతే, ఆ కంపెనీలవిస్తృతం చేసేందుకు లైసెన్సు యివ్వరాదని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

పారిశ్రామికాభివృద్ధిశాఖ మంత్రి శ్రీదినేష్‌సింగ్ యీ విషయాన్ని నేడు రాజ్యసభలో ప్రకటించారు.

శ్రీకృష్ణకాంత్ ప్రశ్నకు సమాధానమిస్తూ కొన్ని కంపెనీలపై వచ్చిన వివిధ ఆరోపణలపై సర్కార్‌కమిటీ పరిశీలించిన అనంతరం ప్రాథమిక సాక్ష్యాధారాలు వున్నట్లు రుజువయితే ఆ కంపెనీలను విస్తృతం చేసేందుకు, పెట్టుబడులు పెంచేందుకు వారు పెట్టుకునే అప్లికేషన్లు నిలుపు చేయాలని కొన్ని రోజులక్రితం ఉత్తర్వు జారీ చేశానని అన్నారు.

అలీనరాజ్యాలకు సిహనౌక్ ప్రభుత్వ విజ్ఞప్తి

కైరో, ఆగస్టు 11

లుసాకాలో సెప్టెంబరు ప్రథమవారంలో జరుగనున్న అలీనరాజ్యాల తృతీయ శిఖరాగ్ర సభలో ప్రాతినిధ్యం కల్పించాలన్న తమ వాదనను బలపరచ వలసిందిగా సిహనౌక్ నాయకత్వాన గల కాంబోడియా ప్రవాస ప్రభుత్వం అనేక అలీనదేశాలను కోరింది.

ప్రవాస ప్రభుత్వ విదేశాంగశాఖమంత్రి సరిన్ చాక్ పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ ఇప్పటికి 15 అలీన రాజ్యాలు తమ ప్రభుత్వాన్ని గుర్తించాయని, అలీన రాజ్యాల శిఖరాగ్ర సభలో తమకు ప్రాతినిధ్యం కల్పించే విషయంలో ఈ రాజ్యాలు తోడ్పడగలవని భావిస్తున్నానని అన్నారు.

సరిన్ చాక్ ఇటీవల భారతదేశాన్ని సందర్శించినప్పుడు ప్రధాన మంత్రితో, విదేశాంగ మంత్రులతో ఈవిషయంపై చర్చలుజరిపారు. అలీనవిధానాన్ని బలపరచేవారిలో, వ్యవస్థాపకులలో సిహనౌక్ ఒకరన్న విషయం భారత ప్రధానికి తెలుసునని, అందుచేత భారతదేశ మద్దతుపై ఈ విషయం ఆధారపడి వున్నదన్నారు.

తన సానుభూతిని సిహనౌక్‌కు తెలియజేయవలసిందిగా భారత ప్రధాని తనను కోరారని చెప్పారు.

ప్రస్తుతం కాంబోడియాలో అధికారంలో అమెరికా కీలుబొమ్మ ప్రభుత్వం అలీన విధానాన్ని అనుసరిస్తున్నదని ఎవరూ భావించ లేదని చెప్పారు.

యు. పి. ప్రభుత్వ నిర్బంధకాండ

కాంగ్రెసు కార్యదర్శి విమర్శ

లక్నో, ఆగస్టు 9

కార్మిక వర్గం, విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగస్తులపై ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న నిర్బంధకాండను కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్.కె. సిన్హా నేడిక్కడ ఖండించారు.

ప్రివెంటివ్ డిటెన్షన్, యూనివర్శిటీ ఆర్డినెన్సువంటి ప్రజాతంత్ర వ్యతిరేక ఆర్డినెన్సులను జారీచేసిన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం పరిపాలన చేయకూడదు అని చెప్పారు.

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగస్తుల సదస్సును ప్రారంభిస్తూ అన్ని రాష్ట్రాలఉద్యోగస్తులకు న్యాయం చేకూర్చాలని ఆయన అన్నారు,

కేంద్రంలో ఇందిరాగాంధి అవలంబించే విధానాలను, బి. కె. డి. పార్లమెంటు సభ్యులు బలపరచడంలేదు. అందువల్ల చరణ్‌సింగ్ ప్రభుత్వాన్ని ఎలాంటి షరతులు లేకుండా కాంగ్రెసు బలపరచదు అని శ్రీ సిన్హా తెలియచేశారు.

ప్రభుత్వరంగ పరిశ్రమల ఏర్పాటు

ఫక్రుద్దీన్ వివరణ

కాన్పూరు, ఆగస్టు 9

పెద్ద ప్రభుత్వరంగ పరిశ్రమలఏర్పాటుకు సంబంధించి నిర్ణయం సాంకేతిక, ఆర్థిక ప్రాతిపదికపై జరగాలని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ ఇక్కడ అన్నారు.

అయితే వెనుకబడ్డ ప్రాంతాలకు ప్రాముఖ్యత ఇవ్వాలని ఆయన చెప్పారు.

ఉత్తర భారత ఛాంబర్ ఆఫ్ కామర్స్ వార్షిక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా వచ్చారు, ఒక ప్రాంతం యొక్క అభివృద్ధిని అన్ని ప్రాంతాలూ పంచుకుంటాయని ఆయన చెప్పారు.

ప్రత్తి ఉత్పత్తి సమస్యను ప్రస్తావిస్తూ ఇటీవల ఏర్పడిన భారత ప్రత్తి కార్పొరేషన్, ప్రత్తి ఉత్పత్తిదార్లకు తగిన ప్రోత్సాహమీయగలదన్నారు.

బెంగాల్ విద్యుచ్ఛక్తి బోర్డు కార్మిక సమ్మె చట్ట విరుద్ధమంట

కలకత్తా, ఆగస్టు 10

పశ్చిమబెంగాల్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు కార్మికులు చేయనున్న సమ్మె అత్యవసర సర్వీసుల నిర్వహణ చట్టం క్రింద చట్టవిరుద్ధమని, భారత ప్రభుత్వం ప్రకటించింది. విద్యుచ్ఛక్తిబోర్డు కార్మిక సమ్మె ఆగస్టు 12 వ తేదీ ఉదయం 6 గంటలకు ప్రారంభం కానున్నది,

పారిశ్రామిక వివాదాల చట్టం క్రింద ఆ సమ్మె చట్టవిరుద్ధమని పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించి ఉంది,

సమ్మెలో పాల్గొన్న కార్మికులపై, పై రెండు చట్టాలక్రింద ప్రభుత్వం ఎట్టి క్రమశిక్షణా చర్యలైనా తీసికోగలదని రాష్ట్ర సీటీవారుదల, విద్యుచ్ఛక్తిశాఖ సలహాదారు శ్రీ ఘోష్ ప్రకటించారు.

బి. కె. డి - కాంగ్రెస్ విలీన సమస్య

నెలాఖరులో తుది నిర్ణయం

పూనా, ఆగస్టు 10

బి. కె. డి - కాంగ్రెసు విలీనంసమస్యపై 26, 27 తారీకుల్లో ఢిల్లీలో జరిగే బి. కె. డి. కార్యవర్గం తుది నిర్ణయం తీసుకోగలదనీ బి. కె. డి. నాయకులు శ్రీ నారాయణ నాయక్ నేడిక్కడ తెలియచేశారు.

ఈ విషయంపై బి. కె. డి. అధ్యక్షులు శ్రీ చరణ్‌సింగ్ యిచ్చే నివేదికను పార్టీ కార్యవర్గం చర్చిస్తుందని ఆయన చెప్పారు.

గాంధీమార్గంలో పనిచేసే ఒకేఒక సోషలిస్టుపార్టీని ఏర్పాటుచేయుటకు బి. కె. డి. ఆవిర్భవించినప్పటినుండి పనిచేస్తున్నదని శ్రీ నాయక్ అన్నారు. సోషలిస్టుశక్తుల నన్నిటిని "సమూహ్‌వాది క్రాంతిదళ్" క్రింద ఐక్యం చేయటం దీని లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

శివసేనపట్ల

మహారాష్ట్ర ప్రభుత్వ ఉదాసీన వైఖరి

శాసనసభలో ప్రతిపక్షాల విమర్శ

బొంబాయి, ఆగస్టు 10

శాంతి భద్రతలను కాపాడుటలో మహారాష్ట్ర ప్రభుత్వం విఫలమయిందని రాష్ట్ర శాసనసభలో పెక్కుమంది సభ్యులు నేడు తీవ్రంగా విమర్శించారు.

ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై నేడు చర్చ ప్రారంభమయింది.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ కె. యన్. ధులూప్ చర్చను ప్రారంభించారు.

శివసేనను గూర్చి ప్రతిపక్షాలు ఎన్నిసార్లు హెచ్చరించినప్పటికీ ప్రభుత్వం చెవినపెట్టలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు.

భివాండి మతకల్లోలాల విషయమై కేంద్ర గూఢచారిశాఖ నుండి, రాష్ట్ర గూఢచారిశాఖ నుండి గూడ వచ్చిన నివేదికలను ప్రభుత్వం త్రోసిపుచ్చిందన్నారు ఆయన.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ కృష్ణదేశాయి హత్యకు శివసేనదే బాధ్యత అని ఆయన అన్నారు. శాసనసభ వేదికపై శ్రీ కృష్ణదేశాయి శివసేనగూర్చి విమర్శించినపుడు ప్రభుత్వం ఉదాసీనతతో వ్యవహరించ వలసిందని ఆయన అన్నారు.

భూ ఆక్రమణ ఉద్యమం న్యాయమైనట్టిదని శ్రీ యస్. ఎ. మోరే (ఎ. యస్. పి.) అన్నారు.

పోలీసు రక్షణకు తంగల్ తిరస్కృతి

కోజికోడ్, ఆగస్టు 10

కేరళ ముస్లింలీగ్ నాయకులు సయ్యద్ అబ్దుల్ రహ్మాన్ బఫాకి తంగల్‌కు అధికార్లు కల్పించిన పోలీసు రక్షణను ఆయన తిరస్కరించారు.

గత కొద్ది రోజుల్లో శ్రీ తంగల్‌కు వచ్చిన బెదిరింపు లేఖలదృష్ట్యా ఈ రక్షణ కల్పించ గలమని పోలీసులే తెలిపారు. గతవారం శ్రీ తంగల్ రైల్లో ప్రయాణం చేసినపుడు ఒక గుర్తుతెలియనివ్యక్తి ఆయనను వెంబడించాడని తెలుస్తోంది.

ఈ పోలీసు రక్షణ తనకు యిబ్బందిగా ఉంటుందని శ్రీ తంగల్ పోలీసు సూపరింటెండెంట్‌కు తెలిపారు.

అయితే క్విలాండి, కోజికోడ్‌లలో ఆయన నివాస గృహాలవద్ద ప్రతిరాత్రి కానిస్టేబుల్స్ గస్తీని ఏర్పాటుచేయటం జరిగింది.

నక్సలైట్లనుండి బెదిరింపు లేఖలువచ్చిన దృష్ట్యా మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ నంబూద్రిపాద్, శ్రీ గోపాలన్‌లకు ఇంతకు ముందే పోలీసురక్షణ ఏర్పాటుచేయబడింది.

ఆంధ్ర షుగర్సు కార్మికుల అరెస్టు

కొవ్వూరు, ఆగస్టు 9

కొవ్వూరులోని ఆంధ్ర షుగర్సులోని కెమికల్, ఫెర్టిలైజర్ యూనిట్ కార్మికుల యూనియన్ ప్రారంభించిన సమ్మె సందర్భంగా పోలీసులు నేటి ఉదయం 6 గురిని అరెస్టు చేశారు.

సభలు - సమావేశాలు

విజయనగరం తాలూకా కమ్యూనిస్టుసమితి అధ్వర్యాన విజయనగరంలో ఈనెల 16 వ తేదీన జరిగే బహిరంగసభలో డాక్టర్ రాజ బహదూర్‌గౌర్ ప్రసంగిస్తారు.

* * *

భీమవరంలో శ్రీ అరుణా నాట్యమండలి ప్రథమ వార్షికోత్సవం యు. యల్. పి. యం. హైస్కూలునందు ఆగస్టు 14 వ తేదీన జరుగుతుంది,

చిత్తూరుజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం తిరుపతిలో అగస్టు 16 వ తేదీ ఉదయం 9 గంటలకు జరుగుతుంది. శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణ సమావేశానికి హాజరవుతారు,

* * *

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గుంటూరు ఇస్కఫ్ శాఖ అధ్వర్యాన యీనెల 15 వ తేదీన పాటల పోటీలు జరుగుతాయి. ఈ సందర్భంగానే శేక్స అమ్మయ్య అభినందన సభ జరుగుతుంది.

యథాస్థితిని కొనసాగించాలి

డిగ్రీస్థాయిలో భాషాబోధన గురించి గుంటూరు సదస్సు తీర్మానం

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, ఆగస్టు 12

విద్యార్థి పరిపూర్ణ మానవునిగా రూపొందించుటలో భాషా ప్రాముఖ్యత అధికంగావున్నందున డిగ్రీ తరగతులలో నిర్బంధ భాషా బోధనను ఆంధ్ర విశ్వవిద్యా లయాధికార్లు తీసివేయరాదని ఇప్పుడున్నట్లే యథాతథంగా కొనసాగించాలని ఎకడమిక్ కౌన్సిల్, వైస్‌ఛాన్సలర్, ముఖ్యమంత్రి, విద్యా మంత్రులకు విజ్ఞప్తిచేస్తూ ఆగస్టు 9 న ఇచ్చట హిందూ కాలేజిలో జరిగిన సదస్సు తీర్మానించింది,

హిందూకాలేజి ఆవరణలో ఆగస్టు 9 వ తేదీ ఉదయం హిందూకాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ వై. యస్. ఆర్. చంద్రన్ అధ్యక్షతన డిగ్రీ తరగతులలో నిర్బంధంగా భాషా బోధన కొనసాగించాలా, అక్కరలేదా అను అంశంపై సదస్సు జరిగింది.

ప్రారంభంలో జె. కె. సి. కళాశాల అధ్యక్షులు సదస్సు ఏర్పాటు కర్తీవర్లలో ఒకరుఅయిన శ్రీ డాక్టరు సదాశివరావు సదస్సు ప్రధానోద్దేశాలను వివరించారు.

శ్రీ వై. యస్. ఆర్. చంద్రన్ సదస్సుకు అధ్యక్షత వహిస్తూ ఒక్క భాష మాత్రమే పరిపూర్ణ మానవునిగా రూపొందిస్తుందని, ఇతర సబ్జక్టులు ఉద్యోగ సంపాదనలో మాత్రమే తోడ్పడతాయని అన్నారు.

శాసనమండలి సభ్యులు శ్రీ మన్నవ గిరిధరరావు మాట్లాడుతూ విద్యార్థులకు జీవనోపాధి కల్పించుటకు అవసరమైన శాస్త్రీయ పరిజ్ఞానంతోపాటు వున్నత మానవవిలువలను సంతరించవల్సిన అవసరమున్నదని పేర్కొన్నారు.

నిడుబోలు కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ భాషలను తొలగించటం కాక, వాటిని ఎంతవరకూ నిర్బంధంగా బోధించాలి అనేదే ప్రధాన సమస్య అని అంటూ తాత్కాలిక ఇబ్బందులను దృష్టిలో వుంచుకొని దీర్ఘకాల లాభాలను విస్మరించరాదని విజ్ఞప్తిచేశారు.

శ్రీ జి. వి. నారాయణరావు మాట్లాడుతూ భాషా అధ్యయనం వద్దని వాదించే మూర్ఖుడెవడూ వుండబోడని నిర్బంధంగా ఎంతవరకు వుండాలనేదే ప్రధాన సమస్య అని పేర్కొని ఎదుటివారి భావాలను అర్థం చేసుకొనుటకు, మానవుడు మానవునితో మాట్లాడుటకు అవసరమైన భాషా పరిజ్ఞానం వుంటే చాలు నన్నారు, నిరుద్యోగ సమస్యను, నిర్బంధ భాషా బోధనను ముడిపెట్టవలదని శ్రీ నారాయణరావు విజ్ఞప్తి చేస్తూ ఒకప్పుడు జనరల్ ఎడ్యుకేషన్ తప్పు అని అంగీకరిస్తూనే నిరుద్యోగ భయంతో రద్దు చేయరాదని ఆందోళన జరిగిందని దానిని పునరావృతం చెయ్యవలదని కోరారు,

మన విద్యావిధానం మౌలికంగా ఇబ్బందిని పెంచుకొనే విధానమని శ్రీ నారాయణరావు ఉద్ఘాటించి ప్రస్తుత సిలబస్, బోధనా పద్ధతులు మారాల్సి వున్నదని విద్యార్థికి సులభంగా 6 నెలలు భాషా పరిజ్ఞానాన్ని కలిగించుటకు నూతన మార్గాలను అన్వేషించాలని కోరారు.

శ్రీ మహతీశంకర్ మాట్లాడుతూ 2, 3 సంవత్సరాలలో రిటైర్ కానున్నవారికి రిట్రెంచ్ భయం లేకపోవచ్చునని యువకులకు, నూతనంగా అధ్యాపక వృత్తిలోనికి ప్రవేశించేవారికి అదే ప్రధాన సమస్య అవుతుందని అన్నారు.

శ్రీ నాళ్ళ గురుప్రసాదరావు మాట్లాడుతూ సహజంగా పాఠ్య ప్రణాళికలను రూపొందించి ఆసక్తతను కల్పించుకొనుటకే ఈ ముసుగు ధరించారని అంటూ లాంగ్వేజిలలో బండెడు పుస్తకాలు పెడుతున్నారు తప్ప వర్తమాన ఆర్థిక స్థానిక పరిస్థితుల అనుగుణమైన పాఠ్యాంశాలు నిర్ణయించటం లేదని అంటూ రోగాలనూ విషయాలు లోతుగా చెప్పటలో వీలు, అవకాశం కల్పించాలని కోరారు.

శ్రీ అక్కిరాజు వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ ఉపాధ్యాయుల జీవన భృతి పోకుండా చూడాల్సిన అవసరమున్నదని అన్నారు.

శ్రీ పి. హనుమంతయ్య మాట్లాడుతూ సైన్సుతోకష్టస్ మొదలయిందని,సాహిత్యమే లేకపోతే మానవుడే లేడని పేర్కొని డిగ్రీ తరగతుల్లో భాషాధ్యయనం తప్పనిసరిగా వుండా లన్నారు.

శ్రీ సూర్యనారాయణ మాట్లాడుతూ, భాష భావకోసకు కాదని, మానవుని సౌశీల్యతను పెంపొందించుటలో ఉత్తమ సాధనమని పేర్కొని విద్యార్థుల స్థాయి పడిపోకుండుటకు మార్గాలు అన్వేషించాలని కోరారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ జరగవలసిన పద్ధతిలో జరగలేదని అది మన విద్యావిధానంలో రెగ్యులేషన్లు తప్ప అభివృద్ధి జరగటం లేదని అన్నారు.

శ్రీ అమరేంద్ర మాట్లాడుతూ భాషా బోధన ద్వారానే అధ్యాపకుడు విద్యార్థి హృదయానికి చేరువయి ఐక్యతతో భావాలను ఉద్దీపనంచేయగలడన్నారు.

శ్రీ ఎ. రాజారాం మాట్లాడుతూ భాషా బోధన ప్రాముఖ్యతను తగ్గించ పూనుకొనుట ఆత్మహత్యా సదృశ్యం కాగలదని హెచ్చరించారు.

శ్రీ యస్. రఘురాం మాట్లాడుతూ తనకు భాషా ప్రావీణ్యత ఇంటర్‌మీడియట్ లోకన్నా బి. ఎ. తరగతిలో అదనంగా పెరగలేదని, అన్నారు,

చీరాల అధ్యాపకులు శ్రీ ఎ. యస్. నారాయణ మాట్లాడుతూ మాతృభాషలోనే విద్యాబోధన జరగాల్సివున్నదని వుద్ఘాటించారు.

ఇంజనీర్ శ్రీ బసవయ్య చౌదరి మాట్లాడుతూ సైన్సు, లెక్కలు సబ్జక్టులతో విసుగెత్తిన విద్యార్థికి భాషాధ్యయనం ఒకరకమైన మానసిక వుల్లాసానికి తోడ్పడుతుందన్నారు.

డిగ్రీ తరగతులలో నిర్బంధ భాషాబోధనను సమర్థిస్తూ ఇంకా శ్రీయుతులు డి. వి. సుబ్బారావు, చక్రపాణి, సూర్యనారాయణ, మండలపర్తి ఉపేంద్రశర్మ, దరువూరి వీరయ్య మున్నగువారు ప్రసంగించారు.

అనంతరం శ్రీ యస్. యస్. ఆర్. చంద్రన్ సదస్సుకు హాజరైన సదస్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ 21, 22 తేదీలలో గుంటూరులో విశ్వవిద్యాలయ సిండికేట్ సమావేశం జరుగనున్నదని వారికి మెమోరాండం సమర్పించి తమ ప్రగాఢ వాంఛను తెలియపరచి డిగ్రీ తరగతుల నిర్బంధ భాషాబోధన కొనసాగించుటకు కృషి చెయ్యాలని విజ్ఞప్తిచేశారు.

పశ్చిమ బెంగాల్‌లో

లక్షమంది బొగ్గుగని కార్మికుల లే ఆఫ్

అసన్‌సోల్, ఆగస్టు 11

పశ్చిమబెంగాల్‌లోని బొగ్గుగని పరిశ్రమలో వివిధకంపెనీలు యిప్పటికే 90 వేలమంది కార్మికులకు లే ఆఫ్ ప్రకటించాయి. మరో 10వేలమందికి రేపు ప్రకటించే అవకాశం వుంది.

బీహార్‌లోని గొరియాపల్లి నున్న ఇండియన్ ఎక్స్‌ప్లోజివ్స్‌లో సమ్మె మూలంగా బొగ్గు గనులలో ఎక్స్‌ప్లోజివ్స్‌కు కొరత ఏర్పడిందనే సాకుతో బొగ్గుగనుల యజమానులు ఈ లే ఆఫ్‌లు ప్రకటిస్తున్నారు. రేపటికిగాని ఎక్స్‌ప్లోజివ్స్ అందకపోతే మరో 10 వేల మందిని లేఆఫ్ చేయవచ్చుని బొగ్గు సమితి పరిశ్రమ ప్రతినిధి ఒకరు నేడు చెప్పారు.

బీహార్, పశ్చిమబెంగాల్‌లలో వినియోగానికిగాను కేటాయించబడిన ఎక్స్‌ప్లోజివ్స్‌లో 60శాతం పశ్చిమబెంగాల్‌లోనే వినియోగిస్తారు.

ఈ రెండు రాష్ట్రాలకు కలిపి ప్రతివారం 25 కిలోల బరువుండే కేసులు మొత్తం 4 వేలు కేటాయించ బడ్డాయి.

బొగ్గుగనుల పరిశ్రమలో ఏర్పడ్డ ఈ సంక్షోభాన్ని తాత్కాలికంగా నైనా పరిష్కరించేందుకు బీహార్ ఎక్స్‌ప్లోజివ్స్ ఫ్యాక్టరీలోని నిల్వలుగా ఉన్నసరుకును తక్షణం సరఫరా చేయాల్సిందిగా ఫ్యాక్టరీ యజమానులను కార్మికశాఖ ఉన్నత అధికారులు అభ్యర్థించారని అందుకు ఆ ఫ్యాక్టరీ యజమానులు అంగీకరించారని తెలియవచ్చింది. బీహార్‌లోని ఇండియన్ ఎక్స్‌ప్లోజివ్స్ ఫ్యాక్టరీలో రిట్రెంచ్ చేయబడిన ఉద్యోగులకు తిరిగి పని యివ్వాల్సిందిగా డిమాండ్ చేస్తూ నేటికి 11 రోజులుగా సమ్మె కొనసాగుతున్నది.

ఈ ఫ్యాక్టరీలో 2400 మంది కార్మికులు ఉన్నారు. బీహార్ ప్రభుత్వం ఈసమ్మెను చట్ట విరుద్ధమని ప్రకటించింది.

దుర్గాపూర్ ఫ్యాక్టరీని మూసివేసేది లేదు

లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 11

దుర్గాపూర్ ఉక్కు కర్మాగారాన్ని మూసివేతకు ఉత్తర్వు చేయాలని గాని, లేక ఉన్న ప్రదేశం నుండి తరలించాలని గాని ప్రభుత్వానికి ఆలోచన లేదని, నేటి లోక్‌సభలో ఉక్కు, భారీ ఇంజనీరింగ్ శాఖ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ చెప్పారు.

రేపటినుండి కర్మాగారంలో నిరవధిక సమ్మె ప్రారంభమౌతున్నందున, అదిదాదాపు కర్మాగారంలో పని ఆపివేయటమేనని, అలాటి పరిస్థితులలో ఆ ఫ్యాక్టరీని నడపాలా వద్దా అన్న విషయాన్ని పార్లమెంట్ నిర్ణయించాలని కమ్యూనిస్టేతర పక్షాల సభ్యులు నేడు సభలో రగడచేయగా మంత్రి పై విధంగా సమాధానం చెప్పారు. ఈ విషయమై 60నిమిషాల పాటు చర్చ సాగింది.

కార్మిక అశాంతివల్ల దుర్గాపూర్ ఉక్కు కర్మాగారంలో ప్రతి నెలా 1 కోటి 20 లక్షల రూపాయల చొప్పున నష్టం వస్తున్నదని మంత్రి చెప్పగానే, పాండే కమిటీ నివేదికలో పేర్కొన్న విధంగా అది యాజమాన్యం అసమర్థతవల్ల జరిగింది కాదా? అని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ హిరేన్ ముఖర్జీ సూటిగా ప్రశ్నించారు.

దుర్గాపూర్ కర్మాగారం ప్రారంభించినప్పటినుండే ఎప్పుడూ దౌర్భాగ్యంగానే వుందని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ విమర్శించారు. ప్రస్తుతం ఉన్న జనరల్ మేనేజర్ ఏది నిర్వహణలో విఫలమయ్యారు. అతడి స్థానంలో అతడికన్నా సమర్థవంతమైన వ్యక్తిని నియమించాలి అని శ్రీ బెనర్జీ డిమాండ్ చేశారు.

మంత్రి ఈ విమర్శను తిరస్కరించారు.

రేపటినుండి నిరవధిక సమ్మెను జరపాలని కార్మికుల యూనియన్లు నిర్ణయించిన దృష్ట్యా తలెత్తనున్న ఎదురయ్యే పరిణామాలను గురించి వివిధ దృక్కోణాల్లో మంత్రి జవాబులిచ్చారు. ప్రభుత్వం తీసుకొన దల్చిన చర్యలను గూర్చి చెప్పారు.

నిరవధిక హర్తాళ్ రేపటి నుండి జరపాలని దుర్గాపూర్‌లోని ట్రేడ్ యూనియన్ సమన్వయ కమిటీ పిలుపు నిచ్చినమాట వాస్తవమేనని మంత్రి అన్నారు.

అయితే ఈ హర్తాళ్ నిర్ణయానికి పారిశ్రామిక వివాదాలేవీ కారణం కాదని మంత్రి చెప్పారు. హిందుస్తాన్ స్టీల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షునితో సహా అరెస్టయిన ముగ్గురు ట్రేడ్ యూనియన్ నాయకులను విడుదలచేయాలనే డిమాండ్‌పై ఈహర్తాళ్‌కు పిలుపునివ్వటం జరిగిందన్నారు.

ఈ యూనియన్ ఎ. ఐ. టి. యు. సి. కి అనుబంధించబడివుంది.

కార్మికులకు మేనేజ్‌మెంటుకు మధ్య సంభాషణల కొనసాగింపు ద్వారానే కార్మిక సంబంధాలు మెరుగుపర్చుకోవాలని మంత్రి అన్నారు.

చట్టవిరుద్ధమైన హర్తాళ్‌ను జరిపిన యూనియన్‌ను గుర్తింపు రద్దు చర్యలను ప్రభుత్వం చేపడుతుందా అని ఒకరు ప్రశ్నించగా ఈ విషయమై కార్మిక మంత్రిత్వశాఖతో సంప్రదిస్తున్నట్లు మంత్రి చెప్పారు.

కలకత్తా సమీపంలో కర్ఫ్యూ

కలకత్తా, ఆగస్టు 11

హౌరా జిల్లాలో కలకత్తా సమీపంలోని కొన్ని ప్రాంతాలలో నేడు 8 గంటలపాటు రాత్రి కర్ఫ్యూ విధించారు. నేటి మధ్యాహ్నం ఒక జౌళి మిల్లుకు చెందిన కార్మికులలో ఇరువర్గాల మధ్య ఘర్షణ సందర్భంగా ఈ కర్ఫ్యూ విధించబడింది.

మార్క్సిస్ట్-యస్.యస్.పి

చర్చల్లో ప్రతిష్టంభన

కొచ్చిన్, ఆగస్టు 12

కేరళ మధ్యంతర ఎన్నికల పొత్తు విషయమై, యస్. యస్. పి. మార్క్సిస్టుపార్టీల మధ్య గత రాత్రి యిచ్చట ప్రారంభమైన చర్చలలో ప్రతిష్టంభన ఏర్పడిందని విధానాల విషయమై ఉభయ పార్టీలకున్న భిన్నాభిప్రాయాల మూలంగా చర్చలు నిల్చిపోయాయని కేరళ యస్. యస్. పి. పార్లమెంటరీబోర్డు చైర్మన్ శ్రీ జనార్దనన్ నేడు పత్రికా విలేకరులకు తెలియచేశారు.

యు. యన్. ఐ. విలేకరి ఇంకా ఇలా తెలియచేస్తున్నారు:

కేరళలో మార్క్సిస్టుల ఆధ్వర్యాన ఉన్న ఐక్య సంఘటనలో చీలికలు రాబోతున్నవి. ఆ ఐక్య సంఘటనలో మార్క్సిస్టుపార్టీ, యస్. యస్. పి, కె. టి. పి, కె.యస్.పి.లు భాగస్వాములుగా ఉన్నాయి.

తమ సంఘటనలో ప్రస్తుతం ఉన్న నాలుగు పార్టీలు తప్ప, మిగతా ఏ పార్టీతో నైనా ఎలాంటి సంబంధం పెట్టుకోకూడదని శ్రీ నంబూద్రిపాద్ మొండి వైఖరితో ప్రవర్తిస్తున్నారని, ఆయన మొండి వైఖరి మూలంగా తమ చర్చలు ప్రతిష్టంభనకు గురయ్యాయని కేరళ యస్. యస్. పి పార్లమెంటరీ చైర్మన్ శ్రీ జనార్దనన్ ప్రకటించారు.

కాల నిర్ణయ కార్యక్రమం ప్రాతిపదికపై సిండికేట్, కేరళ కాంగ్రెస్, పి. యస్. పి, ఇంకా తదితర పార్టీలతో కూడా ఎన్నికలపొత్తు కుదుర్చుకోవాలని యస్. యస్. పి. అభిప్రాయపడుతున్నది. అయితే మార్క్సిస్టు పార్టీ ఈ విధానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నది.

కాలనిర్ణయ కార్యక్రమం ప్రాతిపదికపై ఇతర పార్టీలతో పొత్తుకుదుర్చుకునే విషయంలో కేరళ యస్. యస్. పి. శాఖకు పూర్తి అధికారం ఇవ్వవలసిందిగా శ్రీ జనార్దనన్, తమపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జి ఫెర్నాండెజ్‌ను నేడు తంతి వార్త ద్వారా కోరారు.

ఆగస్టు 16 వ తేదీన ఐక్య సంఘటన కమిటీముందు తమపార్టీ విధాన ప్రకటనను ఉంచుతానని, అప్పుడు కూడా మార్క్సిస్టులు తమవైఖరిని మార్చుకోకపోతే మార్క్సిస్టుల ఐక్యసంఘటననుండి తమ పార్టీ విడిపోతుందని శ్రీ జనార్దనన్ ప్రకటించారు.

తాము రూపొందించే కాలనిర్ణయ కార్యక్రమాన్ని ఆమోదించే పార్టీలతోనే కలిసి, తమ పార్టీ ఐక్య సంఘటన నిర్మిస్తుందని అలా ఒకవేళ ఐక్యసంఘటనను ఏర్పాటు చేయటంలో వైఫల్యం చెందితే, తమ పార్టీ ఎన్నికల్లోనే పోటీ చేయునని కూడా ఆయన స్పష్టంగా చెప్పారు.

మార్క్సిస్టుల ఫ్రంటునుండి యస్. యస్. పి. విచ్ఛిన్నమైందనుకోవచ్చునా? అని ప్రశ్నించగా ఆయన ఇలా సమాధానమిచ్చారు: "కాలనిర్ణయ కార్యక్రమం ప్రాతిపదికపై మేము రూపొందించే ఎన్నికల ప్రణాళికను మార్క్సిస్టులు ఆమోదించకపోతే, ఆపార్టీతో మాకెలాంటి సంబంధం ఉండబోదు."

ఎన్నికల స్థానాల విషయమై ఫ్రంటు భాగస్వాములతో ఎలాంటి భిన్నాభిప్రాయాలు ఉత్పన్నం కాలేదని శ్రీ జనార్దనన్ మరో ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

యస్. యస్. పి.తో చేరి మరో సంఘటనను ఏర్పాటు చేయడానికి కేరళ కాంగ్రెస్ కొంతమంది సిద్ధంగా వున్నారనికూడా ఆయన తెలిపారు.

శ్రీ జనార్దనన్ యు. యన్. ఐ. విలేకరితో చెప్పిన విషయాలను వ్యాఖ్యానించమని కేరళ యస్. యస్. పి. చైర్మన శ్రీ శివరామ భారతిని ప్రశ్నించగా, 'శ్రీ జనార్దనన్ చెప్పిన విషయాలేవి నాకు తెలియవు' అని సమాధాన మిచ్చారు.

శ్రీ జనార్దనన్ ప్రకటనను తాము పరిశీలిస్తామని, అవసరమైతే ఆ విషయమై తాము కూడా ఒక ప్రకటన విడుదల చేస్తామని శ్రీ శివరామభారతి తెలియచేశారు.

గ్రామీణాభివృద్ధి సీట్లకు కమ్యూనిస్టుల ఎన్నిక

వరంగల్ జిల్లాపరిషత్‌లో

వరంగల్, ఆగస్టు 12

వరంగల్ జిల్లాపరిషత్‌లో గ్రామీణాభివృద్ధిసీట్లకు కమ్యూనిస్టుఅభ్యర్థులు శ్రీయుతులు కొండపల్లి మోహనమ్మ, కమలాదేవి, బొడ్డు కోర్నెల్, పొలిశాక ప్రతాప్ (వెనుకబడ్డ తరగతి) ఎన్నికయినట్లు ప్రకటించబడింది. ఇంకా, శ్రీ జన్నారెడ్డి శ్రీ జనార్దన రెడ్డి, శ్రీ లక్ష్మీనరసింహారెడ్డి, ఎన్నికయినట్లు నిన్న ఇక్కడ ప్రకటించారు.

వరంగల్‌జిల్లా పరిషత్ అధ్యక్షులుగా, శ్రీ జనార్దనరెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీపూజారి లక్ష్మీనరసయ్య ఎన్నికయిన విషయం విదితమే.

దండియాత్రను మరపిస్తున్న భూ ఆక్రమణ

మోహన్‌ధారియా ప్రశంస

న్యూఢిల్లీ, ఆగస్టు 11

కాల నిర్ణయం గల భూ సంస్కరణల కార్యక్రమంతో ముందుకు రావడంలో ప్రభుత్వం విఫలమయినట్లయితే, భూ ఆక్రమణోద్యమంలో పాల్గొనడానికి తాను వెనుకాడబోనని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ మోహన్ ధారియా నేడు రాజ్యసభలో చెప్పారు.

ఈ ఉద్యమాన్ని ప్రారంభించినందుకు ఆయన ప్రతిపక్ష పార్టీలను అభినందించారు, స్వాతంత్ర్య పోరాటంలో జరిగిన ప్రసిద్ధమైన దండి యాత్రను ఈఉద్యమం తనకుగుర్తుకు తెస్తున్నదన్నారు.

కేరళ ఐక్యసంఘటన సమావేశం వాయిదా

కొచ్చిన్, ఆగస్టు 11

కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన గల కేరళ ఐక్యసంఘటన సమన్వయ కమిటీ సమావేశం రేపటికి వాయిదా పడింది. కేరళలో మధ్యంతర ఎన్నికలలో సీట్ల సర్దుబాట్లను గూర్చి నేడు జరిగిన సమావేశంలో గంటన్నరపాటు చర్చించారు.

సమావేశానికి కేరళ ముస్లింలీగ్ అధ్యక్షులు శ్రీ సయ్యద్ అబ్దుల్ రెహమాన్ బఫాకితంగల్ అధ్యక్షత వహించారు. సంభాషణలు సంతృప్తికరంగా కొనసాగుతున్నాయని శ్రీ తంగల్ పత్రికల వారికి తెలిపారు.

కమ్యూనిస్టుపార్టీ నాయకత్వానగల ఐక్య సంఘటనలో చేరాలా వద్దా అనే విషయమై కేరళ కాంగ్రెస్ ప్రత్యేక సమావేశంలో సుదీర్ఘ చర్చలు జరిగాయి.

ద్వైపక్ష చర్చలు కూడా జరిగాయి. దీనివల్ల కమిటీ సమావేశం రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభం అయింది. ఒక దశలో కమ్యూనిస్టు, కేరళ కాంగ్రెసు నాయకులతో శ్రీ తంగల్ విడివిడిగా చర్చలు జరిపారు.

కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన ఐక్య సంఘటనను నిలబెట్టేందుకు అవసరమైతే ముస్లింలీగ్ కొన్ని స్థానాలను త్యాగం చెయ్యటానికి సిద్ధంగా ఉంటుందని శ్రీ తంగల్ అన్నారు.

తమ పార్టీలో అభిప్రాయ భేదాలు ఉన్నప్పటికీ మార్క్సిస్టుపార్టీ వ్యతిరేక ఐక్యసంఘటన ఏర్పడి తీరుతుందని కేరళ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎం. కె. జార్జి సమావేశానంతరం పత్రికల వారికి చెప్పారు. ప్రదేశ్ కాంగ్రెస్‌తో సీట్ల విభజనను గూర్చి ఐక్యసంఘటన మరో దఫా చర్చలు జరిపిన అనంతరమే ఎన్నికల సర్దుబాట్లు తుది వివరాలు నిర్ణయించబడతాయని ఆయన అన్నారు.

కేరళ కాంగ్రెస్‌లో ఒకవేళ ఏవైనా అభిప్రాయభేదాలుంటే అవి ఆ పార్టీకి అంతరంగికమైనవే. వాటిని పార్టీ లోపలే పరిష్కరించుకోవచ్చునని శ్రీ తంగల్ చెప్పారు.

కేరళ కాంగ్రెస్‌లో అభిప్రాయ భేదాలు

కేరళ కాంగ్రెస్‌లో ఒక వర్గం కమ్యూనిస్టు వ్యతిరేక కూటమిలో చేరటానికి సుముఖంగా ఉన్నట్లు వచ్చినవార్తల దృష్ట్యా కేరళ కాంగ్రెస్‌లో చీలిక సంభవించే అవకాశం వుందా అన్న విషయమై నేడు ఐక్య సంఘటన సమన్వయ కమిటీలో చర్చలు జరిగాయి, అయితే అలాంటి పరిణామమేదీ జరుగబోదని కేరళ కాంగ్రెసు ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఆదివారంనాడు కొట్టాయంలో జరిగిన కేరళ కాంగ్రెస్ సమావేశంలో ఈ విషయం అసంపూర్ణంగా చర్చించారు. వారి పార్టీ కార్యవర్గం రేపు తిరిగి సమావేశమై చర్చిస్తుంది.

సిండికేటు నాయకత్వాన ఏర్పడే కమ్యూనిస్టు వ్యతిరేకకూటమితో చేతులు కలిపేందుకు ఐక్యసంఘటననుండి కేరళ కాంగ్రెస్ విడిపోవాలని తాము పెట్టిన తీర్మానంపై రేపు చర్చ జరుగుతుందని శ్రీ రాజన్ నేడు చెప్పారు.

రేపు సమావేశంలో ఓటింగ్ జరిగితే తన ప్రతిపాదనకు ఘనమైన మెజారిటీ లభించగలదని ఆయన అన్నారు.

అయితే కేరళ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు శ్రీ జాకబ్ శ్రీ రాజన్‌కి చెప్పిన విషయాన్ని ఖండిస్తూ ఆయన తీర్మానానికి తగిన ఓట్లు రావని ఘోరంగా తిరస్కరింపబడుతుందని తెలియపరిచారు.

మధ్యంతర ఎన్నికలలో 26 సీట్లను కేరళ కాంగ్రెసుకు ఐక్యసంఘటన పార్టీలు కేటాయించామని శ్రీ జాకబ్ తెలియపరిచారు.

రాష్ట్ర కమ్యూనిస్టుసమితి సమావేశం

ఈ నెల 16న త్రిచూర్‌లో రాష్ట్ర కమ్యూనిస్టుసమితి సమావేశం జరుగుతుందని నేడు ప్రకటించారు.

ఎన్నికల వ్యవహారాలను గూర్చి ఈ సమావేశంలో చర్చిస్తారు.

అల్వార్‌జిల్లాలో 40 మంది అరెస్టు

జైపూర్, ఆగస్టు 10

అల్వార్‌జిల్లాలోని ... కోల్ ఫారెస్టు భూములను ఆక్రమించుకుని సాగుచేస్తున్న సందర్భంగా 40 మంది కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలను అరెస్టు చేసినట్లు నేడిక్కడకు అందిన అధికారసమాచారం తెలియచేస్తున్నది.

వేటగాడుం బోనులో - క్రూర జంతువు బైట



పి.యస్.పి, యస్.యస్.పి. చర్చలలో ప్రతిష్టంభన—వార్త.

—By Agreement with Sankar's weekly

7,186 కమ్యూనిస్టు కార్యకర్తల అరెస్టు

శ్రీ రాజేశ్వరరావు పత్రికా ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 11

భూ ఆక్రమణ మహోద్యమం సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ, కిసాన్‌సభ, వ్యవసాయ కార్మికసంఘాల నాయకులు, కార్యకర్తలు 7,186మంది ఇప్పటికి అరెస్టు అయ్యారని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు నేడిక్కడ చెప్పారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అస్పష్టమైన వాగ్దానాలు, కమిషన్‌ల తతంగం ఇంకెంతో కాలం భూమిలేని నిరుపేదలను సంతృప్తిపరచజాలవని శ్రీ రాజేశ్వరరావు ఒక పత్రికా ప్రకటనలో స్పష్టీకరించారు.

భూ ఆక్రమణ పోరాటంలో పాల్గొని భూమిలేని పేదలు ఆక్రమించుకున్న భూమిపై వారికి చట్టబద్ధ హక్కులు ఇవ్వవలసిందిగా ఆయన డిమాండ్ చేశారు.

నల్గొండ జిల్లాలో శ్రీ రాజేశ్వరరావు పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, ఆగస్టు 12

భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు నల్గొండ జిల్లాలో ఈ క్రింది కార్యక్రమం ప్రకారం పర్యటిస్తారు.

భువనగిరి తాలూకాలో

ఆగస్టు 18 వ తేదీ ఉదయం 8 గంటలకు బీబీనగర్, మధ్యాహ్నం ఒంటిగంటకు తుర్కపల్లి, సాయంత్రం 4 గంటలకు బేగంపేట, రాత్రి 8 గం|| లకు కొలనుపాక.

కొలనుపాకలో రాత్రి 8 గంటలకు బహిరంగసభ జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ అమట్ల రామచంద్రారెడ్డి తెలియజేస్తున్నారు.

ఈ ప్రదేశాలలో అటవీ భూముల ఆక్రమణ పోరాటంపై శ్రీ రాజేశ్వరరావు వివరిస్తారు.

అలీన దేశాల సభకు 35 దేశాల ఆమోదం

లుసాకా, ఆగస్టు 10

వచ్చే నెల లుసాకాలోని అలీన దేశాల శిఖరాగ్ర సభకు హాజరవడానికి భారత ప్రధానితో పాటు మొత్తం 35 దేశాల అధినేతలు ఇప్పటి వరకు అంగీకరించారు.

ఇంకా చాలామంది నాయకులు హాజరు కాగలరని తెలుస్తూంది. ప్రతిరోజూ ఆహ్వానాలను అంగీకరిస్తూ ఉత్తరాలు వస్తున్నాయి.

ఇంతవరకు ఆహ్వానాలు అంగీకరించినవారిలో ఆర్చిబిషప్ మకారియోస్ (సైప్రస్), అధ్యక్షుడు టిటో (యుగోస్లావియా), చక్రవర్తి హెయిలెసెలాసీ (ఇథియోపియా) రాజా మహేంద్ర (నేపాల్)లు వున్నారు.

వర్ధమానదేశాలమధ్య ఆర్థిక సహకారం

అలీనదేశాల సభ చర్చించే సూచన

లండన్, ఆగస్టు 12

వర్ధమానదేశాల మధ్య ఆర్థిక సహకారం గురించి లుసాకాలో సెప్టెంబర్ 8-10 తేదీలలో జరగబోయే అలీన దేశాల మహాసభ నొక్కి చెప్పగలదని దౌత్య వర్గాలవారు నేడిక్కడ చెప్పారు.

టాంజానియా, జాంబియాలలో జరిగిన సన్నాహక సమావేశం రూపొందించిన ఎజెండాలో, వర్ధమాన సంపన్న దేశాల మధ్య గల ఆర్థిక తేడాను తగ్గించడానికి ప్రయత్నించవలసిన ఆవశ్యకతనుగురించి నొక్కి చెప్పడం జరిగింది.

మందుల ధరలు:

మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 11

మందుల ఉత్పత్తిదారులు పునర్నిర్ణయించిన ధరలు హెచ్చుగా ఉన్నట్లయితే మందుల ధరల కంట్రోలు ఉత్తర్వులో పేర్కొన్న నిబంధనావళికి మాత్రమే పరిమితంగాక ప్రభుత్వం కొన్ని అదనపు అధికారాలను గూడా వినియోగించగలదని నేటి పార్లమెంట్‌లో పెట్రోలియం రసాయనాల మంత్రి డాక్టర్ త్రిగుణసేన్ చెప్పారు.

మందుల ధరల కంట్రోలు ఉత్తర్వు అమలు తీరుపై ఒకప్రకటన గావిస్తూ ఆయన పై విధంగా చెప్పారు. ప్రజా ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని అవసరమైతే ఈ అదనపు అధికారాలు పూర్తిగా వినియోగించేందుకు ప్రభుత్వం తటపటాయించదని మంత్రి సభకు హామీనిచ్చారు.

మందుల ధరల ఉత్తర్వు పథకం ప్రకారం కొన్ని మందుల ధరలు పెరగటం అనివార్యమేనని మంత్రి ఒప్పుకున్నారు. అయితే కొన్ని ప్రధానమైన ప్రాణ భిక్ష పెట్టే మందుల ధరలు మాత్రం పెరగ నీయకూడదని ప్రభుత్వం ఆతృతపడుతున్నదని మంత్రి చెప్పారు. మందుల ఉత్పత్తి పరిశ్రమలతో సంప్రతింపులద్వారానే అవసరమైన మందుల ధరల తగ్గింపు. వారి అంగీకారంతోనే సాధించవచ్చునని మంత్రి ఆశాభావం వెలిబుచ్చారు.

మందుల ఉత్పత్తిదారులు పంపిన ధరల జాబితాలను పరిశీలిస్తున్నామని వాటిని పూర్తిగా అధ్యయనంగావిస్తే తప్ప మొత్తం పరిస్థితిని వివరించటం సాధ్యపడదని మంత్రి చెప్పారు.

నాలుగవ ప్రణాళికపై రాజ్యసభలో ప్రధాని ప్రసంగం

న్యూఢిల్లీ, ఆగస్టు 11

నాలుగవ పంచవర్ష ప్రణాళిక వాస్తవమైనదని, దాని ద్వారా సామాజిక న్యాయం, తదితర లక్ష్యాలను సాధించవచ్చునని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు రాజ్యసభలో ప్రసంగించారు.

నాలుగవ ప్రణాళిక (1969-74)ను రాజ్యసభలో చర్చకు ప్రవేశపెడుతూ ప్రధాని పై విధంగా చెప్పారు,

ప్రణాళికా పద్ధతిలో, క్రమాభివృద్ధి మాత్రమే జరుగుతుందని, ప్రస్తుతం దేశంలో వనరులేమో పరిమితంగా వున్నవని, సమస్యలుమాత్రం తీవ్రస్థాయిలో ఉన్నవని, అట్లే ప్రజా కోర్కెలుకూడా దినదినానికి పెరుగుతున్నవని. అకారణంగా ప్రస్తుతంఉన్న వనరులతో మన కోర్కెలను సమన్వయ పరచుకోవాలని ప్రధాని చెప్పారు.

విమర్శ

పెక్కుమంది సభ్యులు ప్రణాళికా లక్ష్యాలను, స్వరూపాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రణాళికలో వ్యవసాయం, లఘు పరిశ్రమల రంగాలకు తగినంత ప్రాముఖ్యం కలిగించటలేదని కాంగ్రెసు సభ్యులు శ్రీ కులకర్ణి, శ్రీ భూపేన్‌సింగ్ ప్రభృతులు విమర్శించారు.

అలీన దేశాలసభకు యుగోస్లావ్ ప్రతినిధులు

బెల్గ్రేడ్, ఆగస్టు 12

అలీన దేశాల ప్రపంచ మహాసభలో పాల్గొనే యుగోస్లావియా ప్రతినిధి వర్గానికి ప్రెసిడెంట్ టిటో నాయకత్వం వహిస్తారని తెలియవచ్చింది.

విద్యా సెస్సు ప్రతిపాదన

కార్యదర్శుల సమావేశం పరిశీలన

న్యూఢిల్లీ, ఆగస్టు 11

12 సంవత్సరాల వయస్సు వరకు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్య గరపాలన్న రాజ్యాంగ ఆదేశాన్ని త్వరితంగా నెరవేర్చే నిమిత్తం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విద్యాసెస్సు విధించే విషయాన్ని నేడిక్కడ జరుగుతున్న విద్యా కార్యదర్శుల సమావేశంలో పరిశీలిస్తున్నారు.

విద్యాసెస్సు విధించాలన్నది సోమవారం నాడు జరిగిన విద్యాశాఖ, పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డైరెక్టర్ల సమావేశం ముఖ్యమైన సిఫార్సులలో ఒకటి.

గ్రామీణ ప్రాంతాలలో భూమి శిస్తుపై రూపాయికి 20 పైసలు కనీస రేటు చొప్పున సర్‌ఛార్జి రూపంలో ఈ విద్యాసెస్సు విధించాలన్నది రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల విద్యా కార్యదర్శుల సమావేశం ముందున్న సిఫారసులలో తెలియజేయబడింది. ఈసర్‌ఛార్జి రూపాయికి 50 పైసల వరకు గూడా వుండవచ్చును.

ఈ అదనపు ఆదాయానికి సరిపోయే మొత్తం, గ్రాంటుల రూపంలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు హామీ యివ్వాలి.

పట్టణ ప్రాంతాల్లో అద్దెకిచ్చే ఆస్తులపై కనీస రేటును స్థానిక సంస్థలు విధించవచ్చును.

హౌరా జిల్లాలో 8 గంటల కర్ఫ్యూ

కలకత్తా, ఆగస్టు 11

హౌరాజిల్లా శాక్రైల్ పట్టణంలో జౌళి కార్మికుల మధ్య కొట్లాటల మూలంగా కర్ఫ్యూ విధించారు.

కర్ఫ్యూ ఈ రోజు ఉదయం 9 గం|| నుండి సాయంత్రం 5 గం|| వరకు అమలులో వుంటుంది.

అరెస్టులపై మద్రాసు హైకోర్టులో రిట్

మద్రాసు, ఆగస్టు 12

తమిళనాడులో భూ ఆక్రమణ ఉద్యమం సందర్భంగా, కమ్యూనిస్టుపార్టీ నాయకుల అరెస్టులను సవాలుచేస్తూ కమ్యూనిస్టుపార్టీ మద్రాసు హైకోర్టులో రిట్ పిటిషన్‌ను దాఖలుచేసింది.

రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ యం. కళ్యాణ సుందరం, మరో 8 మంది పార్టీ నాయకులను కోర్టు ముందు హాజరుపరచి, వెంటనే విడుదల చేయవలసిందిగా కోరుతూ రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీ కె. యం. సుందరం నిన్న కోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్‌ను దాఖలు చేశారు. పార్టీ నాయకుల అరెస్టులు, వారి డిటెన్షన్‌ను కొనసాగించటం చట్ట విరుద్ధమూ, అక్రమము అని పిటిషన్‌లో తెలియజేశారు.

ఆగస్టు 15 నుండి పార్టీ ప్రారంభించదలచిన భూ ఆక్రమణ ఉద్యమం శాంతియుతమైన సత్యాగ్రహమని పిటిషన్‌లో తెలియజేశారు.

భారత శిక్షాస్మృతిలోని 188, 506 నిబంధనలను, అరెస్టయినవారిని బెయిలుపై విడుదల చేయటానికి వీలు కాకుండా రాష్ట్రప్రభుత్వం తమకనుకూలంగా మార్పుచేయటం ప్రాథమిక హక్కులకు, రాజ్యాంగానికి విరుద్ధమని పిటిషనలో పేర్కొన్నారు.

రాష్ట్రప్రభుత్వం తన జవాబును దాఖలు చేసేందుకు వీలుగా న్యాయమూర్తులు శ్రీయుతులు కె. యస్. వెంకట్రామన్, యస్. కృష్ణస్వామిలు కేసును సోమవారం వరకు వాయిదా వేశారు.

కమ్యూనిస్టు పార్టీ ప్రారంభించదలచిన భూఆక్రమణ ఉద్యమంవల్ల ప్రజల ఆస్తులు ప్రజా జీవితానికి నష్టం సంభవించటంతో పాటు, శాంతిభద్రతలకు భంగం కలుగవచ్చునన్న భయం వల్ల రాష్ట్ర ప్రభుత్వం యీ అరెస్టులు చేసిందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలియజేశారు.

మంత్రులకు రాజ్యసభ అధ్యక్షుని ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 12

సభ్యుల సావధాన తీర్మానాలకు సమాధానంగా మంత్రులుచేసే ప్రకటనలు సాధ్యమైనంత తక్కువగా వుండాలని రాజ్యసభ చైర్మన్ శ్రీ జి. యస్. పాఠక్ నేడు సభలో ఆదేశించారు.

నీటిసరఫరా పన్ను బకాయిల చెల్లింపుకు సంబంధించి ఢిల్లీమునిసిపల్ కార్పొరేషన్ కొత్తగా ఏర్పాటైన ఢిల్లీమునిసిపల్ కమిటీకి మధ్యగలవివాదానికిసంబంధించిసభ్యు ప్రవేశపెట్టిన తీర్మానానికి సమాధానంగా ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. కె. షా 8 పేజీల ప్రకటన చేసిన విషయాన్ని సిండికేట్ నాయకులు శ్రీ యస్. డి. మిశ్రా సభాధ్యక్షుని దృష్టికి తెచ్చిన అనంతరం పైవిధంగాఆదేశించారు.

సుదీర్ఘమైన ఇలాంటి ప్రకటనలను సభ్యులకు పంచిపెట్టకపోతే ప్రశ్నలు అడగడం కష్టమని శ్రీ మిశ్రా తెలియచేశారు.

బస్ ప్రమాదం: ఒకరు మృతి

విజయవాడ, ఆగస్టు 12

ఏలూరు రోడుమీద శీతారాంపురం సమీపములో ఈ రోజు ఉదయం 9 గంటలకు నెం 11 రు సిటీబస్ ప్రమాదంలో ఒకరు అక్కడి కక్కడే మరణించారు.

గుండాల వెళుతున్న సిటీబస్, రోడ్డు ప్రక్కనే వస్తున్న ఆ వ్యక్తి తలపైగుండా పోవడంచేత, తలపగిలి ముక్కలై, రోడ్డంతా రక్తం మడుగులు కట్టింది. (ప్రతినిధి)

వ్యవసాయ భూములపై సంపద పన్ను

ఉపసంహరణకు మంత్రి తిరస్కృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 12

వ్యవసాయ భూములపై సంపదపన్ను రద్దుచేయాలన్న డిమాండ్‌ను ఆర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా నేడు రాజ్యసభలో తిరస్కరించారు.

ఈ లెవీపై వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు లేవనెత్తిన అభ్యంతరాలను ప్రభుత్వం పరిశీలించింది, అయితే ఈ పన్ను రద్దుచేయడానికి తగినకారణం కన్పించలేదని ఆయన అన్నారు.

ఐ.సి.యస్. అధికార్ల నియామకంపట్ల సభ్యుల వ్యతిరేకత

ప్రభుత్వ రంగంలో

న్యూఢిల్లీ, ఆగస్టు 12

ప్రభుత్వ రంగంలోని నిర్వహణాశాఖలో ఐ. సి. యస్. ఐ ఎ ఎస్. అధికారులను నియమించడంపట్ల నేడు రాజ్యసభలో పెక్కుమందిసభ్యులు తమ తీవ్రవ్యతిరేకతను వ్యక్తం చేశారు.

ప్రభుత్వ రంగంలోని సంస్థలలో ఇక మీదట ఐ. ఎ. యస్ ఐ. సి. యస్ అధికారులను జనరల్ మేనేజరుగానూ, చైర్మన్‌గానూ నియమించడం జరగదని ప్రభుత్వం హామీ ఇవ్వవలసిందిగా కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కల్యాణ్‌రాయ్ డిమాండు చేశారు.

అలాంటి హామీ యివ్వడానికి తిరస్కరిస్తూ 'నిర్వహణాశాఖలో ప్రత్యేక ప్రావీణ్యంగల అధికారులనునియమించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది' అని ఆర్థికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ విద్యాచరణ్‌శుక్లా సమాధానమిచ్చారు.

కనబడుటలేదు



పేరు: వరదా ప్రభాకరరావు, రంగు: చామనచాయ, ఎత్తు: 4 అ. 4 అం, పదవ తరగతి చదివాడు. 21-7-70 వ తేదీ నుండి కనిపించుటలేదు. పై ఆనవాళ్లుగల కుర్రవాడు కనిపిస్తే దయతో ఈ క్రింది చిరునామాకు తెలియచేయ ప్రార్థన.

వరదా బ్రహ్మానందం
విశాలాంధ్ర విలేకరి
2 వ టౌన్ పోలీసు స్టేషన్ వెనుక
చింతలూరివారి వీధి, రాజమండ్రి-2

శ్రీ గిరిజా గైడ్సు
గమనించండి
రచన: శ్రీ బి. శోభనాచలం
ప్రచురణ: శ్రీ గిరిజావాణి పబ్లిషర్సు, విజయవాడ-1
3, 4, 5 తరగతులకు మిక్కిలి ఉపయుక్తములు!
ప్రతి గైడునందు అన్ని సబ్జక్టులు ఉంటాయి!
SUVARNA



తెలుగులో
నూతన సోవియట్ బుక్స్

			పేజీలు	రు. పై.
1.	చిన్నారి చిరుతలు	—ఎ. లాపైన్	24	0-70
2.	మొనలి కాజేసిన సూర్యుడు	—చుకోవస్కీ	24	0-50
3.	కొమ్ముల గొర్రెపిల్ల	—ఎస్. హెచ్. బెయ్‌షెనాలియేవ్	24	0-80
4.	హనీకేక్స్ పెడతామా తాయం పెడతామా	—కత్యానామ్రినా	24	1-00
5.	నిత్య జీవితంలో భౌతిక శాస్త్రం పార్టు II	—వై. పెరెల్మాన్	294	3.70
6.	అమ్మ	—మా. గోర్కీ	391	3-00
7.	నీలం నోట్‌బుక్	—ఇ. కజకేవిచ్	188	2-50
8.	సామ్రాజ్యవాదమూ-సోషలిజంలో చీలిక	—వి. ఐ. లెనిన్	24	0.30
9.	కమ్యూనిస్టుపార్టీ ప్రణాళిక	—కె. మార్క్స్ & ఎఫ్. ఎంగెల్స్	94	0-30

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
ఏలూరు రోడ్డు — విజయవాడ-2
విశాలాంధ్ర బుక్‌హౌస్
సుల్తాన్ బజారు — హైదాబాద్
ADMARK

ద. వియత్నాం విప్లవ ప్రభుత్వానికి సింహళం గుర్తింపు

కొలంబో, ఆగస్టు 12

దక్షిణ వియత్నాం విప్లవ ప్రభుత్వాన్ని సింహళ ప్రభుత్వం పూర్తి దౌత్య స్థాయిలో గుర్తించింది.

ఈ దౌత్యగుర్తింపు జులై 14వ తేదీ నుండి అమలులోకి వచ్చిందని ప్రభుత్వం పత్రికా ప్రకటనలో పేర్కొన్నది.

దక్షిణ వియత్నాం విప్లవ ప్రభుత్వ విదేశాంగమంత్రి మదాంబిన్ జులై మాసాంతంలో సింహళంలో మూడు రోజులపాటు అధికార పర్యటన జరిపారు.

దక్షిణ వియత్నాం విప్లవ ప్రభుత్వాన్ని గుర్తించడంతో సిరిమావో ప్రభుత్వం విదేశాంగ వ్యవహారాలకుసంబంధించిన ఎన్నికల వాగ్దానాలు అన్నింటినీ అమలు జరిపినట్లే. తూర్పు జర్మనీ, ఉత్తర కొరియా, ఉత్తర వియత్నాంలతో దౌత్య సంబంధాలు నెలకొల్పుకొనడం, ఇజ్రాయిల్‌తో దౌత్య సంబంధాలు తెంచుకోవడం - సిరిమావో చేసిన వాగ్దానాలు.

ఈ వారాంతంలో అరబ్-ఇజ్రాయిల్ చర్చలు

ఐ. రా. స. ఆగస్టు 12

ఐక్య అరబ్ రిపబ్లిక్ - ఇజ్రాయిల్ జోర్డాన్ల మధ్య ఇక్కడ ఐ. రా. స. ప్రధాన కార్యాలయంలో ఈ వారాంతంలో చర్చలు ప్రారంభమౌతాయని అభిజ్ఞవర్గాలు నిన్న ఇక్కడ చెప్పారు.

ఈ విషయమై ఐ. రా. స. ప్రతినిధి డా॥ గున్నార్‌జారింగ్ రాగల 24 గంటలలో ప్రకటించవచ్చునని వారు వెల్లడించారు.

జోర్డాన్ రాయబారి మహమ్మద్ ఎల్ ఫారా, ఈజిప్టు దౌత్యవ్యవహార్త అబ్దుల్లా ఎల్ ఇరియన్, ఇజ్రాయిల్ ప్రతినిధి జోసెఫ్ టికొహాతో జారింగ్ నిన్న సమావేశం జరిపినట్లు తెలుస్తున్నది.

మధ్య ఆసియాలో కాల్పుల విరమణ

ప్రావ్దా వ్యాఖ్య

మాస్కో, ఆగస్టు 9

మధ్య ఆసియా సంక్షోభానికి రాజకీయ పరిష్కారాన్ని కనుగొనడంలో కాల్పులవిరమణ ప్రధానమైన తొలిచర్య అని సోవియట్ యూనియన్ దిన పత్రిక ప్రావ్దా నేడు పేర్కొన్నది.

అయితే మధ్య ఆసియాలో విజమైన శాంతిని సాధించటానికి అనేక చిక్కులను అధిగమించవలసి వున్నదని పేర్కొన్నది.

ప్రతి 48 గంటలకు ఒక సైనికుని మృతి

అరబ్-ఇజ్రాయిల్ యుద్ధంలో

టెల్ అవీవ్, ఆగస్టు 11

పశ్చిమాసియా యుద్ధంలో 1967 జూన్ నుండి గత శుక్రవారం యుద్ధవిరమణ జరిగే నాటివరకూ సగటున ప్రతి 48 గంటలకూ ఒక సైనికుడి చొప్పున మరణించడాని, నలుగురు సైనికులు క్షతగాత్రులైనట్లు ఇజ్రాయిల్ తెలుపుతోంది.

ఈ యుద్ధంలో గత 38 మాసాలలో ఇజ్రాయిల్ సైనికులు 642 మంది మరణించారనీ, 2334 మందిగాయపడ్డారని ఇజ్రాయిల్ ప్రతినిధి ఒకరు చెప్పారు. మరణించినవారిలో 337 మంది సూయజ్ కెనాల్ మండలంలో జరిగిన పోరాటంలో చనిపోయినట్లు వెల్లడించారు. ఈ యుద్ధంలో పౌరులు ఎంతమంది చనిపోయింది అతను చెప్పలేదు.

పశ్చిమ అగ్రరాజ్యాల శిఖరాగ్ర సభకు అమెరికా సుముఖత

వాషింగ్టన్, ఆగస్టు 12

పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ విల్లీబ్రాంట్ ప్రతిపాదించిన నాలుగు పశ్చిమ అగ్రరాజ్యాల శిఖరాగ్రసభ ఏర్పాటు చేసేందుకు "ప్రాథమిక సంప్రదింపులు" జరపడానికి అమెరికా సుముఖంగా వున్నదని అమెరికా అధ్యక్షభవనం నిన్న ప్రకటించింది.

ఉన్నత స్థాయి దౌత్య సంభాషణల అనంతరం ఇలాంటి శిఖరాగ్ర సభ జరగాలి. ఈ ప్రాథమిక సంభాషణలు త్వరలో ప్రారంభం కాగలవని అధ్యక్షుని పత్రికా విభాగం కార్యదర్శి చెప్పారు.

అమెరికాలో విషవాయువు నిల్వలు

వాషింగ్టన్, ఆగస్టు 11

అమెరికాలో సంపూర్ణంగాను అణచరాని అమెరికా రక్షణ శాఖ విషవాయువు నిల్వలను అపారంగా అట్టిపెట్టి వున్నదని అమెరికా సెనేట్ సాయుధ బలగాల కమిటీ సభ్యుడొకరు నిన్న చెప్పారు.

ఓహియో రాష్ట్రంనుండి ఎన్నికైన డెమొక్రాట్ సెనేటర్ స్టీఫెన్ యంగ్ నిన్న సెనేట్‌లో ప్రసంగిస్తూ రక్షణ శాఖ ఆధీనంలో వున్న విషవాయువు ఎలాంటి తరహాదో పరిశీలించేందుకు అమెరికా ప్రతినిధుల సభ దర్యాప్తు జరిపించాలనికోరారు.

యుద్ధంలో వాడడానికంటూ అమెరికా రక్షణశాఖ అధికారులు అపారంగా విషవాయువును కొని నిల్వచేయడాన్ని ఆయన ఖండించారు.

30 వేల టన్నుల విషవాయువును సముద్రం పాలు చేయడానికి ఓడల్లో తీసుకెళుతున్నారనీ, అమెరికా విషవాయువు నరవరాల్లో ఈ మొత్తం తొమ్మిదింట ఒకవంతు మాత్రమేనని ఆయన చెప్పారు.

ద్విపక్షచర్చలద్వారా భారత్ - పాక్ సమస్యల పరిష్కారం

శ్రీ స్వరణ్‌సింగ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 11

పాకిస్తాన్-భారత్‌ల మధ్య అన్ని సమస్యలను ద్విపక్షంగానే పరిష్కరించుకోవాలని భారత్ భావిస్తున్నదని విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ఈ విషయంలో మరొక దేశం జోక్యం చేసికొనేకంటే ద్విపక్ష చర్చలద్వారా పరిష్కారాన్నే భారత్ వాంఛిస్తున్నదన్నారు.

1965 భారత-పాక్ యుద్ధంలో పాక్ చే స్వాధీనం చేసికోబడ్డ ఆస్తులను అమ్మివేయాలన్న పాక్ ప్రభుత్వ నిర్ణయంపై శ్రీ కన్వర్‌లాల్‌గుప్తా, మరి ముగ్గురు సభ్యులు తెచ్చిన కాల్ అటెన్షన్ తీర్మానానికి ఆయన సమాధానమిచ్చారు.

పాకిస్తానతో దౌత్య సంబంధాలు రద్దు చేసుకోవాలనీ, అలాగే ప్రతీకార చర్యలు తీసికోవాలన్న జనసంఘ్‌సభ్యుల డిమాండ్‌ను ఆయన తిరస్కరించారు.

సంబంధాలు తెంచుకోవడం పొరపాటు. భౌగోళిక పరిస్థితులు రెండు దేశాలకలిసి ఉండేట్లు చేస్తున్నాయని ఆయన అన్నారు.

భారత ఆస్తుల అమ్మకం విషయంలో గత మాసం 31 వ తేదీన పాక్‌కు భారత్ నిరసన తెలిపింది. తాష్కెంట్ ఒప్పందాన్ని ఇది ఉల్లంఘించిందని భారత్ పాక్‌కు తెలిపిందన్నారె.

అలహాబాద్ విద్యార్థుల సమ్మె కొనసాగింపు

అలహాబాద్, ఆగస్టు 11

ఉత్తరప్రదేశ్ యూనివర్సిటీ (సవరణ) చట్టం ఉపసంహరణను కోరుతూ అలహాబాద్ యూనివర్సిటీ విద్యార్థులు సమ్మెను రెండవ రోజు కూడా విజయవంతంగా కొనసాగించారు. నేడుకూడా యూనివర్సిటీ మొత్తం పనిస్తంభించిపోయింది.

ఈ ఆర్డినెన్సు వలన యు. పి. యూనివర్సిటీలలో విద్యార్థి యూనియన్ల ప్రాతినిధ్యం నిర్బంధంగా ఉండాలన్న చట్టం ఉపసంహరించబడుతుంది.

నేడు సమ్మెచేస్తున్న విద్యార్థులు యూనివర్సిటీ గేట్లవద్ద అనేక ప్రదర్శనలు జరిపారు. ఆర్డినెన్సును ఖండిస్తూ, ముఖ్యమంత్రి చరణ్‌సింగ్ వైఖరిని విమర్శిస్తూ అఖిల భారత విద్యార్థి, యువజన సమాఖ్యల నాయకులు శ్రీ జోగిందర్ సింగ్ దయాళ్, శ్రీ సుధాకరలు ఇదివరకే ప్రకటించి ఉన్నారు. సర్వత్రా విద్యార్థులు తమ నిరసన తెలపవలసిందిగా వారు పిలుపు ఇచ్చారు.

రిజర్వు బ్యాంకు మేనేజరు ఘెరావో హైదరాబాద్‌లో

హైదరాబాద్, ఆగస్టు 11

రిజర్వుబ్యాంకు మేనేజరును, ఆ బ్యాంకులో పనిచేసే నాల్గవ తరగతి ఉద్యోగస్థులు నేడు నాలుగు గంటల పాటు ఘెరావోచేశారు. బ్యాంకు మేనేజరు వెనుక ద్వారంగుండా వెళ్ళిపోయారు.

నాల్గవ తరగతి ఉద్యోగస్థులు నేడు పనులకు గైరుహాజరయ్యారు. ఈ మధ్య పనిలో నుండి తీసివేయబడ్డ ఒక ఉద్యోగి విషయంపై చర్చలు జరపాలని వీరు డిమాండ్ చేస్తున్నారు.

నాల్గవతరగతి ఉద్యోగస్థుల సంఘ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మేనేజరు చర్చలు జరపటానికి నిరాకరిస్తున్నారని చెప్పారు. బలప్రయోగం ద్వారా నేను యూనియన్ నాయకులతో చర్చలు జరపనని మేనేజరు తెలియచేశారు.

గోవా నుండి ముడిఇనుము రెట్టింపు ఎగుమతి

పనాజి ఆగస్టు 11

గోవానుండి ముడిఇనుము ఎగుమతి, గడచిన సంవత్సరంకంటే ఈ సంవత్సరం రెండు రెట్లు ఎక్కువ అయింది.

ఈ సంవత్సరం మొదటి ఆరునెలలలో 40.5 లక్షల టన్నుల ముడి ఇనుమును ఎగుమతి చేశారు. గత సంవత్సరం ఇదే కాలంలో 20.9 లక్షల టన్నులనే ఎగుమతి చేసిందని ముడి ఇనుము నిపుణుల అసోసియేషన్ తెలిపింది.

ఈ ఎగుమతులలో 95 శాతం జపానుకు చేశారు.

ఇతర రకాల ఖనిజాలు కూడా ఎక్కువగా ఉత్పత్తి చేస్తున్నారు. గత సంవత్సరం ఆరు నెలల్లో మంగనీస్ ఫెర్రస్ 4757 టన్నులు ఉత్పత్తి చేయగా, ఈ సంవత్సరం ఆరు నెలల్లో 1.61 లక్షల టన్నులు ఉత్పత్తి చేశారు. అదే విధంగా ఫెర్రో మేంగనీసు 99,274 టన్నుల నుండి ఒక లక్షా 40 వేల టన్నులు, బాక్సైటు 19,914 టన్నుల నుంచి 39,324 టన్నులవరకు పెరిగిందని పై అసోసియేషన్ వారు తెలియచేశారు.

గృహాల కొరత

రాజ్యసభలో సభ్యుల తీవ్ర ఆందోళన

న్యూఢిల్లీ, ఆగస్టు 12

దేశంలో గృహాల అవసరాలు, అవి లభ్యమయ్యే సంఖ్యకు మధ్య నానాటికీ పెరుగుతున్న అంతరంవల్ల రాజ్యసభలో సభ్యులు తమ తీవ్ర విచారం వ్యక్తపరిచారు.

తీవ్రమైన గృహాలకొరత ఏర్పడకముందే ఆ సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు తీసికోవాలని వారందరూ కోరారు.

సభలో ప్రశ్నోత్తరాల సమయంలో మొదటి సగభాగమంతా ఈ విషయంపైనే చర్చ జరిగింది. చర్చలో ఈ సమస్యా పరిష్కారానికి సభ్యులందరూ అనేక సూచనలిచ్చారు.

గృహావసరాలకై నిర్దిష్ట లక్ష్యంతోగూడిన ప్రణాళిక రూపొందించడం, నగర పరిమితుల్లో ఫ్యాక్టరీల ఏర్పాటుపై నిషేధం, భూమిపై ధరల నిర్ణయం మొదలైన సూచనలు చేయబడ్డాయి.

కేంద్ర గృహనిర్మాణశాఖ మంత్రి శ్రీ పరిమళఘోష్ కూడా సభ్యుల అభిప్రాయంతో ఏకీభవించారు.

తక్కువ ఆదాయపు ఉద్యోగులు, మధ్యతరగతి ఆదాయం వచ్చేవారి గృహనిర్మాణ పథకాలకు తగిన ప్రోత్సాహం యివ్వడం లేదని ఆయన అంగీకరించారు.

విల్లీ బ్రాంట్ మాస్కో ఆగమనం

మాస్కో, ఆగస్టు 12

సోవియట్ పశ్చిమ జర్మనీలమధ్య జరిగిన బలప్రయోగ నిషేధ ఒప్పందంపై సంతకం చేసేందుకు పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ విల్లీ బ్రాంట్ నిన్న యిక్కడికి వచ్చారు.

మాస్కో వ్నుకోవా విమానాశ్రయంలో సోవియట్ ప్రధాని కోసిగిన్, విదేశాంగ మంత్రి గ్రోమికో, బ్రాంట్‌కు స్వాగతం చెప్పారు.

ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం బాన్-మాస్కో సంబంధాలలో ఈ ఒప్పందం ఒక మైలురాయి.

ఆంధ్రాసుగర్స్‌లో 15 మంది కార్మికుల అరెస్టు

కొవ్వూరు, ఆగస్టు 12

ఆంధ్రాసుగర్స్‌కుచెందిన కెమికల్ అండ్ ఫెర్టిలైజర్స్‌లో సమ్మెచేస్తున్న కార్మికుల్లో 15 మందిని పోలీసులు నిన్న అరెస్టు చేశారు.

తర్వాత వారు మునిసిపల్ ఆవరణలో ప్రవేశించరాదన్న నిబంధనపై 15 రోజులపాటు బెయిల్ ఇవ్వబడింది.

నేటికి సమ్మె ఆరవ రోజుకు చేరింది. నేడిక్కడ జరిగిన కార్మికుల సమావేశంలో యూనియన్ అధ్యక్షులు శ్రీ భావనారి ప్రసంగించారు. తమ డిమాండ్లను మేనేజిమెంటు అంగీకరించే వరకూ సమ్మెను సమైక్యంగా, శాంతి యుతంగా కొనసాగించాలని ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

తర్వాత యూనియన్ కార్యదర్శి శ్రీ చంద్రశేఖరరావు, ఉపాధ్యక్షులు శ్రీ వి. ప్రభాకరరావులు ప్రసంగించారు.

కడపజిల్లా పరిషత్‌లో కోఆప్షన్ సభ్యునిగా కమ్యూనిస్టు ఎన్నిక

కడప, ఆగస్టు 12

కడపజిల్లా పరిషత్‌లో కో ఆప్షన్ సభ్యునిగా జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ కె. సుబ్బన్న ఎన్నికయ్యారు. మొత్తం 27 ఓట్లకు శ్రీ సుబ్బన్నకు 19 ఓట్లు వచ్చాయి.

జిల్లా పరిషత్ అధ్యక్షునిగా శ్రీ ఆర్. సూర్యనారాయణరెడ్డి ఎన్నికయిన విషయం విదితమే. ఈయనను కమ్యూనిస్టుపార్టీ బలపరిచింది.

శ్రీ సూర్యనారాయణరెడ్డి ఎన్నిక జిల్లాలో పెద్ద సంచలనం కలిగించింది.

ఎన్నికకు 12 గంటల ముందు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అభ్యర్థి అయిన శ్రీ దానిరెడ్డి పోటీ లేకుండా ఎన్నికవగలరని అందరూ భావించారు.

అయితే ఇక్కడ గ్రూపుల ఒప్పందాలలో హఠాత్పరిణామాల కారణంగా దానిరెడ్డి గ్రూపు మైనారిటీ అయిపోయింది. శ్రీ దానిరెడ్డి కో అప్షన్ ఎన్నికలో 15.11 ఓట్ల తేడాతో ఓడిపోయారు.

శ్రీ సూర్యనారాయణరెడ్డి కూడా కాంగ్రెస్ పార్టీకి చెందినవారే.

రేపే విడుదల! ఉదయం ఆటతో
ఈ దిగువ కేంద్రాలలో చూడండి!

శ్రీ లక్ష్మీటాకీస్	విజయవాడ
శ్రీ లక్ష్మీపిక్చర్‌ప్యాలెస్	గుంటూరు
ప్రభాత్ టాకీస్	విశాఖపట్నం
వెంకటేశ్వరటాకీస్	విజయనగరం
స్వామీటాకీస్	రాజమండ్రి
వెంకటేశ్వరటాకీస్	కాకినాడ
శ్రీ వెంకట్రామాటాకీస్	భీమవరం
శ్రీ కేసరీపిక్చర్‌ప్యాలెస్	ఏలూరు
మినర్వాటాకీస్	మచిలీపట్టణం
శ్రీ సత్యనారాయణటాకీస్	తెనాలి
గంగామహల్	గుడివాడ
శ్రీనివాసమహల్	నెల్లూరు
మురళీటాకీస్	శ్రీకాకుళం
శ్రీ ప్రమీలామహల్	అనకాపల్లి
పద్మశ్రీపిక్చర్‌ప్యాలెస్	తణుకు
శ్రీ వెంకట్రామాథియేటర్	తాడేపల్లిగూడెం
వెంకటేశ్వరటాకీస్	అమలాపురం
శ్రీ వెంకటేశ్వర పిక్చర్‌ప్యాలెస్	ఒంగోలు
భవానీథియేటర్	చీరాల
పద్మశ్రీపిక్చర్‌ప్యాలెస్	పార్వతీపురం
విక్టరీటాకీస్	కర్నూలు
శ్రీ రఘువీరటాకీస్	అనంతపురం
రమేష్ థియేటర్	కడప
రామ్‌రాజ్‌టాకీస్	తిరుపతి
రాయల్‌పిక్చర్‌ప్యాలెస్	బళ్ళారి
అశోక్ మరియు సంగం	హైదాబాదు
రాజేశ్వరిటాకీస్	సికింద్రాబాదు
శ్రీ దుర్గాకళామందిరం	వరంగల్
విజయ సినిమా	నిజామాబాదు





విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: వేములపల్లి శ్రీకృష్ణ. ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-4